Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
23-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 13

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## సన్నాలకు 500 బోనస్ విడుదల

రైతుల ఖాతల్లోకి నేరుగా జమ



2లో

## ప్రభాస్ ఎవరో తనకు తెలియదు

పిల్లల మీద ఒట్టేసి చెబుతున్నా...అదంతా అబద్ధం

జగన్ తన సైతాన్ సైన్యంతో దుష్ప్రచారం

అదానీతో చంద్రబాబు బంధం తెంచుకోవాల్సిందే

మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల



2లో

## భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి


వాటిని మరింతగా పటిష్టం చేసుకోవాలి

లోక్‌మంథన్ కార్యక్రమంలో రాష్ట్రపతి పిలుపు

రెండురోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీకి ప్రయాణం

### ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసిన

# వైకాపా పాలన



వ్యవస్థలను నిర్వీర్యం ...అప్పుల కుప్పగా ఆర్థిక రంగం

ఇప్పుడిప్పుడే గాడిలో పెట్టే ప్రయత్నాలు చేపట్టాం

'వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' నినాదంతో ముందుకు

అసెంబ్లీలో సిఎం చంద్రబాబు వెల్లడి

అమరావతి,నవంబర్22(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసేలా వైకాపాపాలన సాగిందని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. అన్ని వ్యవస్థలను దెబ్బతీసారని, ఆర్థికంగా దోచుకున్నారని మండిపడ్డారు. మళ్లీ ఎపిని గాడిలో పెట్టేందుకు నానా అగచాట్లు పడుతున్నామని శాసనసభ సమావేశాల్లో ఆయన వెల్లడించారు. 'జగన్ చేసిన అవినీతి అంశాన్ని ప్రస్తావించడానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితి. ఆంధప్రదేశ్ ప్రభుత్వం ఈ అంశాన్ని జాగ్రత్తగా గమనిస్తోంది. మరింత సమాచారం తీసుకుని తగిన విధంగా స్పందిస్తాం.

- మిగతా 2,9వ పేజీలో

## డిసెంబర్ నుంచి అమరావతి పనులు వేగవంతం

మూడేళ్లలో అమరావతికి కచ్చితమైన రూపురేఖలు ఇస్తాం

మూడేళ్లలో 50వేల కోట్ల ఖర్చుకు సిద్ధం

పోలవరాన్ని జాతికి అంకితం చేస్తాం

పోలవరం కూడా 2027నాటికే పూర్తి

విజన్ 2047 లక్ష్యాలను వివరించిన సీఎం చంద్రబాబు

ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా



# గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు

ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం

7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాల్లో కార్నివాల్

అధికారులతో సమీక్షలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని సూచించింది. అన్ని శాఖల అధికారులు ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు జరపాలని నిర్ణయించింది.



హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ప్రజా ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజా పాలన విజయోత్సవాల్లో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని సూచించింది. అన్ని శాఖల అధికారులు ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు జరపాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా నెల 30న మహబూబ్ నగర్‌లో రైతు దినోత్సవం సభడిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో

మిగతా 2లో



## ముగిసిన ఎపి అసెంబ్లీ సమావేశాలు

21 బిల్లులకు ఆమోదం తెలిపిన సభ

మండలిలో 8 బిల్లలుకు ఆమోదం

అమరావతి,(క్రైమ్ మిర్రర్): ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. పదిరోజుల పాటు జరిగిన సమావేశాలు శుక్రవారంతో ముగిసాయి. దాదాపు 60 గంటలపాటు సమావేశాలు జరిగాయని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.

# కాంగ్రెస్‌ది డబుల్ స్టాండర్డ్స్

అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ సమర్థిస్తున్నారా?

తెలంగాణలో చేసుకున్న ఒప్పందాలకు మద్దతిస్తున్నారా?

దానికి దేశవ్యాప్తంగా ఒక్కటే విధానం ఉండాలి కదా?

కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతి! ఢిల్లీలో మరో నీతి?

రూ.100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది

రాహుల్ ను సూటిగా ప్రశ్నించిన కేటీఆర్

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రతి రోజు అదానీని విమర్శించే రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలకు మద్దతిస్తున్నారా? చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంపై కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.

మిగతా 2లో





## అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

తగిన సమయంలో నిర్ణయం తీసుకునే అధికారం

ఐదేళ్ల అసెంబ్లీ కాలం దృష్టిలో పెట్టుకోవాలని సూచన

నాలుగు వారాల గడువు పెడుతూ ఇచ్చిన తీర్పు కొట్టివేత

అనర్హత పిటిషన్‌పై హైకోర్టు సిజె ధర్మాసనం సంచలన తీర్పు

మిగతా 2లో

## ప్రజాపాలనలో మలుపుతిరిగిన యువత భవిత

ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు

నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు

ప్రకటన విడుదల చేసిన సిఎం కార్యాలయం

# ఏనుగులు పోతుంటే కుక్కలు మొరుగతాయి

మీవి ఏనాడైనా వ్యవసాయం చేసిన మొహాలా

రైతులకు బేడీలు వేసిన వారు రైతుల గురించి మాట్లాడడమా

ఖరీఫ్‌కు రబీకి తేడా తెలియని వారా విమర్శలు చేసేది

గుట్టలు మాయం చేసిన మీకు ప్రజల గురించి తెలుసా

మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డ రేణుక



ఖమ్మం, (క్రైమ్ మిర్రర్): ఏనుగులు పోతుంటే కుక్కలు మొరుగుతూనే ఉంటాయి.. పట్టించుకోవాల్సిన అవసరం లేదని ప్రతి పక్షాలపై రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి హాట్ కామెంట్ చేశారు.

మిగతా 2లో



# సన్నాలకు 500 బోనస్ విడుదల

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సన్నాలు పండించిన అన్నదాతల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రైతుల ఖాతాల్లో క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ డబ్బులు జమవుతున్నాయి. శుక్రవారం పలు జిల్లాల రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమయ్యాయి. ఇందుకు సంబంధించిన మెస్సేజ్ లు రైతుల మొబైల్ ఫోన్లకు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ఇస్తామని ప్రకటించడంతో సన్న రకాల ధాన్యం మార్కెట్లోకి పోటెత్తుతోంది.ఈ వానాకాలం సీజన్?లో 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. గతానికి భిన్నంగా దొడ్డు రకాల సాగు తగ్గి, సన్నాల సాగు పెరిగింది. సన్నాలకు సర్కార్ రూ.500 బోనస్ ప్రకటించడంతో వీటి సాగు గతంతో పోలిస్తే ఏకంగా 61శాతం పెరిగింది. పోయినేడు వానాకాలంలో వరి సాగు విస్తీర్ణంలో సన్నాల వాటా 25.05 లక్షల ఎకరాలు (38 ?) ఉంటే.. ఈ సారి అది 40.44 లక్షల ఎకరాలకు పెరిగింది. గత ఏడాది వానాకాలంలో 40.89 లక్షల ఎకరాల్లో దొడ్డు వడ్లు సాగైతే, ఈసారి అది 26.33 లక్షల ఎకరాలకు తగ్గింది. సాగు గణనీయంగా పెరగడంతో దిగుబడిలోనూ సన్న ధాన్యం రికార్డులు సృష్టిస్తోంది. ఈ యేడు సన్న వడ్ల దిగుబడి దాదాపు 93.33 లక్షల టన్నులు ఉంటుందని సర్కారు అంచనా వేసింది. దీంతో రాష్ట్రంలో ఇప్పుడు ఏ మిల్లు చూసినా, ఏ కొనుగోలు సెంటర్ చూసినా సన్న వడ్ల రాసులే కనిపిస్తున్నాయి. సన్నవడ్ల కొనుగోలు కోసం ప్రభుత్వం 7,500 సెంటర్లు ఏర్పాటు చేసింది సర్కార్. కనీస మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ ఇస్తోంది ప్రభుత్వం. ఖాతాల్లో ధాన్యం సొమ్ముతో పాటు బోనస్ కూడా జమ అవుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇవాళ పలువురు రైతులకు సన్నాల బోనస్ మెస్సేజ్ లు వచ్చాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోరుట్ల కు చెందిన ఓ రైతు 46 క్వింటాళ్ల 800 గ్రాముల ధాన్యం విక్రయించగా.. 23,400 రూపాయల బోనస్ మొత్తం తెలంగాణ గ్రామీణ బ్యాంకులోని ఆయన ఖాతాలో జమైనట్లు మెస్సేజ్ వచ్చింది.

# భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు గొప్పవి

హైదరాబాద్,నవంబర్22(ఆర్ఎన్ఎ): భారతీయ సంస్కృతి, ఆచారాలను నిరంతరం పటిష్ఠం చేయాల్సి ఉందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పారామంలో లోక్‌మంథన్ ప్రధాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. దేశ ప్రజల్లో సాంస్కృతిక, స్వాభిమాన్ భావన నెలకొల్పాల్సి ఉందని చెప్పారు. రాష్ట్రాలను బలోపేతం చేసే దిశగా లోక్ మంథన్ కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. '2018లో రాంచీలో లోక్‌మంథన్ కార్యక్రమంలో పాల్గొన్నా. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పటిష్ఠానికి ఈ ప్రయత్నం గొప్పది. ఇందులో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నా. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంస్కృతిలో భాగం. ఇది ఇంద్రధనస్సులోని సౌందర్యాన్ని సూచిస్తుంది' అని ద్రౌపదీ ముర్ము అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేసే గొప్ప కార్యక్రమం అని లోక్ మంథన్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. భారతదేశ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, మన పరంపర చాలా ఘనమైనవి అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గురించి మాట్లాడతాం.. పాటిస్తాం అన్నారు. ఇదే మన బలం, ఇదే మన స్థైర్యం అని తెలిపారు. ఇన్ని భిన్న సంస్కృతులు ఒకేచోట ఉండటం నిజంగా చాలా గొప్ప విషయం అన్నారు. ఇవన్నీ కలిసిన సుందరమైన ఇంద్రధనస్సు లాంటి దేశం మనదన్నారు. వనవాసి, నగరవాసి అని లోకమంథన్ కార్యక్రమంలో.. అహల్యాబాయ్ హోల్కర్, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి వంటి వీరాంగనల పై ప్రదర్శనలు నిర్వహిస్తున్నారని తెలిసి హర్షం వ్యక్తం చేశారు. వారి ప్రేరణ ఎప్పటికీ మనకు అవసరం అన్నారు. విదేశాల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తుండటం అభినందనీయం అన్నారు. ఇండోనేషియా సహా వివిధ దేశాల ప్రతినిధులు ఈ వేదిక ద్వారా తమ సంస్కృతిని ప్రదర్శిస్తుండటాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. భారతదేశ ఆధ్యాత్మిక భావనలు, కళలు, సంగీతలు, విద్య, వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందాయన్నారు. ప్రపంచానికి మనం జ్ఞాన దర్శనం చేశామన్నారు. ప్రపంచమంతా ప్రస్తుత సమయంలో మళ్లీ భారతదేశ జ్ఞానాన్ని పంచాల్సిన అవసరం ఏర్పడింది. విదేశీ శక్తులు శతాబ్దాలుగా మన మీద జులూం ప్రదర్శించాయి. మన సంస్కృతిని, భాషను, సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను విధ్వంసం చేశాయి. మనలో ఐకమత్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరించారని తెలిపారు. మనలో బానిస మూలాలను చొప్పించారన్నారు. కానీ మన దేశ ప్రజలు సంస్కృతి, సంప్రదాయాలను పాటిస్తూ.. వీటిని నిరంతరం జీవింపజేశారన్నారు. ఇకపైనా వీటిని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రతిష్ఠ, బ్రాండ్‌ను దెబ్బతీసిన వైకాపా పాలన

అమెరికా కోర్టులో వేసిన ఛార్జిషీట్ కూడా మా దగ్గర ఉంది. దీనిపై అధ్యయనం చేసి ఎలాంటి చర్యలు చేపట్టాలో నిర్ణయం తీసుకుంటాం' అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను బ్యాలెన్స్ చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని సీఎం చంద్రబాబుఅన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారని.. రాష్ట్రాన్ని నిలబెట్టే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని చెప్పారు. భద్రత లేకుంటే రాష్ట్రంలో పెట్టుబడులకు ఎవరూ ముందుకు రారన్నారు. శాసనసభ లో 'స్వర్ణాంధ్ర-2047' డాక్యుమెంట్‌పై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడారు. 'వెల్త్, హెల్త్, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' నినాదంతో దీన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. 'వైకాపా ప్రభుత్వ అక్రమాలపై లోతుల్లోకి వెళ్లే కొద్దీ ఆశ్చర్యకర విషయాలు తెలుస్తున్నాయి. చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ ఇన్ని తప్పులు చేయరు. వ్యవస్థలు విధ్వంసమయ్యాయి. అధికార యంత్రాంగం మొత్తం నిర్వీర్యమైంది. అప్పులు పరాకాష్ఠకు చేరాయి. తప్పుడు ప్రచారాన్నే ఆధారంగా చేసుకుని పనిచేశారు. వాస్తవాలు చెప్పినా వాటిని పక్కన పెట్టి అసత్యాలను పదేపదే చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని చూశారు. ఇది చాలా దురదృష్టకరమైన రాజకీయం. బరితెగించి తప్పులు చేసి వాటిని ఒప్పులుగా చిత్రీకరించారు. ఇలాంటి విచిత్ర పరిస్థితిని నా 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎప్పుడూ చూడలేదు. ఎన్నికల్లో ప్రజలు విస్పష్ట తీర్పు ఇచ్చారు. 93 శాతం స్ట్రయిక్ రేటుతో కూటమికి అధికారం కట్టబెట్టారు. 1995లో నేను తొలిసారి సీఎం అయినప్పుడు ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ప్రజలకు చెప్తే సహకరించారు. అనివార్య పరిస్థితుల్లో అప్పట్లో రూ.2కి అందించే కిలో బియ్యం ధర పెంచాల్సి వచ్చింది. 1999లో విజన్-2020 తీసుకొచ్చాం. నాలెడ్జ్ ఎనానమీకి హైదరాబాద్ చిరునామాగా మారింది. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే భద్రత ఉండాలి. ప్రజలు కూడా దీన్ని అర్థం చేసుకోవాలి. వారికి చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. ప్రజలను చైతన్యం చేయాలి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అవుతుంది. ప్రధాని మోదీ వికసిత్ భారత్ పిలుపునిచ్చారు. మనం స్వర్ణాంధ్ర-2047 నినాదంతో ముందుకెళ్లాలి. ఎమ్మెల్యేలపై గురుతర బాధ్యత ఉంది.

# కాంగ్రెస్‌ది డబుల్ స్టాండర్డ్స్

పారిశ్రామికవేత్తలు ఎవరూ ఊరికే విరాళాలు ఇవ్వరని మహారాష్ట్ర ఎన్నికల సభల్లో రాహుల్ గాంధీ చెప్పారు. "నీకిది, నాకది" అని ఏదో పెద్దదే ఆశించి ఇస్తారని అన్నారు. మరీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది. రాహుల్ గాంధీకి తెలిసి తీసుకున్నారా? లేక తెలియకుండా తీసుకున్నారా? కాంగ్రెస్ జాతీయ పార్టీ. దానికి దేశవ్యాప్తంగా ఒక్కటే విధానం ఉండాలి కదా? కానీ ఢిల్లీలో అదానీ మంచివాడు కాదు%ొ% గల్లీలో మాత్రం అదానీ మంచోడు. కాంగ్రెస్ పార్టీది గల్లీలో ఒక నీతి%ొ% ఢిల్లీలో మరో నీతి? బీజేపీది డబుల్ ఇంజిన్ అంటున్నారు. మరి కాంగ్రెస్‌ది డబుల్ స్టాండర్డ్స్? కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు.అదానీ వ్యవహారంలో కాంగ్రెస్ వాళ్లు గుడ్ అదానీ, బ్యాడ్ అదానీ అనే విధానం పాటిస్తున్నారు. వాళ్ల పార్టీకి చందాలు ఇచ్చి ఆర్థికంగా సాయం చేస్తే గుడ్ అదానీ అంటారు. అది వేరే పార్టీలతో కలిసి వ్యాపారాలు చేస్తే బ్యాడ్ అదానీ అంటారు. తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? తెలంగాణ కన్నా తక్కువ తలసరి ఆదాయం ఉన్న కెన్యా ప్రభుత్వం ఆత్మగౌరవంతో వ్యవహరించింది. అదానీ మీద అమెరికాలో కోర్టు తీర్పు ఇవ్వగానే, అదానీతో వ్యాపార సంబంధాలను రద్దు చేస్తామని కెన్యా అధ్యక్షుడు ప్రకటించారు. రాహుల్ గాంధీ మాత్రం అదానీ దుర్మార్గుడు అంటారు. మరి కెన్యా ఒప్పందాలు రద్దు చేసుకుంటే మీరు ఎందుకు రద్దు చేయటం లేదు? అదానీ నుంచి రూ.12,400 కోట్ల వ్యాపార ఒప్పందాలు చేసుకున్నారని కేటీఆర్ గుర్తు చేశారు.

# గడప గడపకు చేరేలా విస్తృత కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంకల్పించారు. పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించనున్నారు. రాష్ట్రస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పలు సూచనలు చేశారు. మావేశానికి మంత్రులు ఉత్త మ్ , పొంగులేటి, సీతక్క, ప్రభుత్వ సలహాదారులు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అవుతున్న సందర్భంగా, ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విప్లవాత్మక పథకాల అమలు, కార్యక్రమాలను రాష్ట్రంలోని ప్రతి గడప గడపకు చెర వేసేలా విస్తృత స్థాయిలో కార్యక్రమాలను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సందర్బంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం నేడు సాయంత్రం సచివాలయంలో సమావేశమైంది. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ- సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, వివిధ శాఖల కార్యదర్శులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్బంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం సందర్బంగా ప్రజా విజయోత్సవాలు ఇప్పటికే ప్రారంభించామని తెలిపారు. హైదరాబాద్ లోని ఎల్.బీ స్టేడియంలో పాఠశాల విద్యార్థుల దినోత్సవం, వరంగల్ లో మహిళా దినోత్సవం కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, అదేవిధంగా ఈనెల 30 వ తేదీన మహబూబ్ నగర్ లో రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్టు వివరించారు. అదేవిధంగా డిసెంబర్ 7, 8, 9 తేదీలలో హైదరాబాద్ ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో కన్నుల పండగగా కార్నివాల్, లేజర్ షో, పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ మూడు రోజుల ఉత్సవాలలో మహిళలు, పిల్లలు, పౌరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటికే, ప్రతీ జిల్లాలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా జరుగుతున్నాయని, అదేవిధంగా ప్రతీ గ్రామ స్థాయి నుండి, మండలాలు, జిల్లా స్థాయి వరకు ఈ ప్రజా విజయోత్సవాలు పండగ వాతావరణంలో నిర్వహించాలని తెలియచేసారు. ప్రతీ శాఖలో ఈ సంవత్సర కాలంలో అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలపై అంతర్గతంగా వేడుకలు నిర్వహించుకోవాలని డిప్యూటీ సి.ఎం ఆదేశించారు. ఈ సంవత్సర కాలంలో చేపట్టిన విజయాలను ప్రతీ వ్యక్తికీ చేరవేసేలా సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ బడులలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది పాలనలో సాధించిన విజయాలను సక్సెస్ స్టోరీలను తమ వెబ్సైట్లో, సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న దాదాపు 70 లక్షల స్వయం సహాయక మహిళలకు సున్నా వడ్డీ పథకం, బ్యాంకు లింకేజీలు, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తదితర మహిళా సాధికారత పథకాల వివరాలన్నీ వారికి చేరవేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ విజయాలపై ప్రత్యేకంగా రూపొందించిన హోర్డింగులు, షార్ట్ ఫిలిం లు, తదితర ప్రచార అంశాలను హోర్డింగులు, ప్రకటనలు, సోషల్ మీడియాలా ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న దాదాపు 25 వేల ఆర్టీసీ బస్సుల పై ఈ హోర్డింగులు ఏర్పాటు చేయాలను అన్నారు. ప్రధానంగా ప్రభుత్వ గ్యారెంటీలలో భాగంగా అమలు చేస్తున్న ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500 లేక్ గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ కవరేజి పెంపు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ విషయా సంస్థల ఏర్పాటు తదితర పథకాలపై పాఠశాల విద్యార్థులు వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, ఈ ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకొని రాష్ట్రంలో నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం, 200 విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభం, 9007 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందచేయడం, ఆరు ప్రధాన పాలసీలను ముఖ్యమంత్రి గారిచే ప్రారంభించుకోవడం తదితర కార్యక్రమాలను కూడా చేపడుతున్నామని వివరించారు. ఈ సందర్బంగా ఈ ప్రజా విజయోత్సవాలా నిర్వహణపై వివిధ శాఖల కార్యదర్శుల సలహాలు, సూచనలను డిప్యూటీ సి.ఎం స్వీకరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, శ్రీధర్, క్రిస్టినా జోంగ్తు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవీ గుప్తా, హైదరాబాద్, సైబరాబాద్ నగర పోలీస్ కమీషనర్లు సి.వీ ఆనంద్, మొహంతి, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ హరీష్, ÷ర్సైర్వీసుల డీజీ నాగి రెడ్డి, సి.ఎం. ఓ అధికారులు షా నవాజ్ కాసీం, మాణిక్ రాజ్, శ్రీనివాసులు, శ్రీరామ్ కర్రీ వివిధ శాఖల కార్యదర్శులు ఉన్నతాధికారులు హాజరయారు.

# అనర్హతపై స్పీకర్‌దే తుది నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలంటూ సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సీజే ధర్మాసనం కొట్టేసింది. తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సూచించింది. నిర్ణయం తీసుకునే అధికారం స్పీకర్‌దేనని కూడా స్పష్టం చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, ఐదేళ్ల అసెంబ్లీ గడువును దృష్టిలో ఉంచుకొని స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. భారాస తరపున ఎమ్మెల్యేలుగా గెలిచిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడంతో వారిపై అనర్హత వేటు వేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కె.పి.వివేకానంద్‌లు పిటిషన్లు దాఖలు చేశారు. వీటితోపాటు దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. అనర్హత పిటిషన్‌లను స్పీకర్ స్వీకరించకపోవడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. సెప్టెంబరు 9న దీన్ని విచారించిన సింగిల్ జడ్జి.. 4 వారాల్లో అనర్హత పిటిషన్‌లపై షెడ్యూలు ఖరారు చేయాలని తీర్పు వెలువరించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టులో అసెంబ్లీ కార్యదర్శి వి. నరసింహాచార్యులు దాఖలు చేసిన అప్పీళ్లపై ఇటీవల వాదనలు ముగియగా తీర్పును వాయిదా వేసింది. తాజాగా స్పీకర్ తీసుకోవాలంటూ శుక్రవారం ఉన్నత న్యాయస్థానం తీర్పును వెలువరించింది. దీంతో జంపింగ్ జంపాగ్‌లకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. పారటీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ చర్యలు తీసుకునేలా అదేశాలు ఇవ్వాలని కోరుతూ బీఆర్ఎస్ నేతలు పిటిషన్ వేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా టైం ఫ్రేమ్ ఫిక్స్ చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం వినోద్ కుమార్‌కు సింగిల్ బెంచ్ ఆదేశించింది.

# ప్రజాపాలనలో మలుపు తిరిగిన యువత భవిత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రజా పాలనపై తెలంగాణ సీఎంవో నోట్ విడుదల చేసింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందని పేర్కొంది. ప్రజా పాలనలో తెలంగాణ యువత భవిత మలుపు తిరిగిందని, తొలి ఏడాదిలోనే ప్రజా ప్రభుత్వం యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ నియామకాల మేళా నిర్వహించిందని తెలిపింది. ఉద్యోగాల భర్తీలో కొత్త రికార్డు నమోదు చేసిందని పేర్కొంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మొదటి ఏడాదిలోనే 53 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టింది. గడిచిన పదేండ్లలో ఉద్యోగాల భర్తీ లేక విసిగి వేసారిన నిరుద్యోగుల జీవితాల్లో సరికొత్త మార్పు తెచ్చింది.అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేపట్టారు. అప్పటివరకు పెండింగ్ లో ఉన్న పరీక్షలు, ఫలితాలకు ఉన్న అడ్డంకులన్నింటినీ ప్రభుత్వం తొలిగించిందని తెలిపింది. పదేండ్లుగా ఉద్యోగాల భర్తీ లేనందున యువత నష్టపోకుండా టీజీపీఎస్సీ నియామకాలకు వయో పరిమితిని సడలించింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రద్దయినవి.. వాయిదా పడ్డవి.. పెండింగ్ లో పెట్టిన ఫలితాలన్నింటినీ విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో వార్షిక జాబ్ క్యాలెండర్ ను ప్రకటించింది. క్యాలెండర్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను నిరంతర పక్రియగా నిర్వహించే వినూత్న విధానాన్ని అమల్లోకి తెచ్చింది. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలో ఒకేసారి డీఎస్సీ వేసి 7857 టీచర్ పోస్టులు భర్తీ చేస్తే? కొత్త ప్రభుత్వం కేవలం పది నెలల వ్యవధిలోనే 11062 పోస్టులతో మెగా డీఎస్సీ 2024 నిర్వహించింది. జులైలో పరీక్షలు నిర్వహించి, రికార్డు వేగంతో సెప్టెంబర్ 30వ తేదీన ఫలితాలను వెల్లడించింది. ఎంపికైన అభ్యర్థులకు దసరా పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. వీరిలో 10006 మంది ఉద్యోగాల్లో చేరారు. రెసిడెన్షియల్ సొసైటీల పరిధిలో టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ పోస్టులన్నీ కలిపి.. కొత్త ప్రభుత్వం 8,304 మందికి నియామక పత్రాలను అందించింది. పేపర్ లీకేజీతో గందరగోళంగా మారిన గ్రూప్ 1 పరీక్షను కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేసింది. 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ ఇచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది.

# ఏనుగులు పోతుంటే కుక్కలు మొరుగతాయి

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం జిల్లాలో రెండు రోజులపాటు హరీష్ రావు పర్యటన నేపథ్యంలో రేణుకా చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి వరకు కుక్కిన పేనులా ఉన్న అజయ్ నేడు మీసాలు తిప్పుతున్నాడని అన్నారు. రైతులకు బేడీలు వేసిన వాళ్ళు ఇవ్వాళ మాట్లాడుతున్నారని తెలిపారు. దుష్టశక్తులు ఏవో మాట్లాడుతున్నారని అన్నారు. కార్తీక మాసంలో అపశకునం మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షాలను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు.ఖరీఫ్ కు రబీకు తేడా తెలియని వారు మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. పోలీసులు లేకుండా జనాల్లోకి వచ్చినా మొహాలామీవి అని కీలక వ్యాఖ్యలు చేశారు. గుట్టలు మాయం చేసిన మీరా మాట్లాడేది అంటూ మండిపడ్డారు. కోయిన్ని వెంకన్నను అడిగితే మీ పాపాలు బయట పడతాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. మీకు ప్రజల మీద సానుభూతి ఉంటే సలహాలు సూచనలు చేయండి. స్వీకరిస్తాం అన్నారు. రాష్ట్రంలో ఒక మాట దేశంలో ఒక మాట అంటూ మండిపడ్డారు. బిడ్డను జైల్ నుంచి విడిపించుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేశారో దేశ ప్రజలకు తెలుసని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రజలు చాలా హ్యాపీగా ఉన్నారన్నారు. రేవంత్ పాలన భేష్ అన్నారు. బీఆర్ఎస్ వాళ్లకు ఈర్ష్యా ద్వేషాలు పెరిగిపోయాయని మండిపడ్డారు. ఇవాళ హరీష్ రావు పర్యటననే ఓ జోక్ అన్నారు. నాగలి పట్టి దున్నిన మోహాలా మీవి అన్నారు. మీ బ్రతుకులు కమిషన్ కాకతీయ, కమిషన్ భగీరథ అని తెలిపారు. మీరు మంచి చేస్తే ఎందుకు ఓడిపోయారన్నారు. బేడీలు వేసిన చరిత్ర మీది కాదా? అని ప్రశ్నించారు. ప్రజలను నానా హింసలు పెట్టింది మీరే అని మండిపడ్డారు. ఓడిపోయి ఏమి చేయాలో తెలియక ఇలాంటి జోకులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిద్రాహారాలు మని రేవంత్ పని చేస్తున్నారని తెలిపారు. మీకు ఆత్మగౌరవం ఉందా? అని మండిపడ్డారు. మీకు రాష్ట్ర ప్రయోజనాల మీద కమిట్మెంట్ ఉందా అన్నారు. మీ రాజ్యసభ సభ్యులు ఏ స్కీం తెచ్చారన్నారు. పువ్వాడ అజయ్ కు ఏమీ కనబడవు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే నాతో రా?.కలిసి నడుద్దాం అన్నారు.




# ముగిసిన రాష్ట్రపతి పర్యటన

## బేగంపేటలో గవర్నర్ తదితరుల వీడ్కోలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము రెండు రోజుల హైదరాబాద్ పర్యటన ముగిసింది. రెండురోజులపాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్రపతి తిరిగి రాజధాని ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.





# సమర్ధంగా కేంద్రప్రభుత్వ పథకాల వినియోగం

## కలెక్టరేట్‌లో దిశ సమావేశంలో కోటిరెడ్డి సూచన

**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను సమర్ధవంతంగా వినియోగించు కోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కేంద్ర విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశానికి స్థానిక ఎంపీ రఘువీర్ రెడ్డి అధ్యక్షత వహించగా, జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా పేదరిక నిర్మూలన, ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. కేంద్ర పథకాల అమలుకు సంబంధించి తన ఎంపీ అనుభవాలను సభ్యులతో పంచుకుంటూ, వాటిని ఎఫెక్టివ్‌గా అమలు చేయడంపై దృష్టి సారించాలని సూచించారు.కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ప్రతీ జిల్లాలో దిశ కమిటీలను ఏర్పాటు చేసి, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణకు అవసరమైన సమన్వయం అందిస్తోందని మంత్రి తెలిపారు. తుమ్మల నాగేశ్వర్ రావుతో కలిసి నల్లగొండ జిల్లాలో అమలవుతున్న పథకాలపై సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు నేనావత్ బాలు నాయక్, వేముల వీరేశం, మందుల సామేల్, బత్తుల లక్ష్మారెడ్డి, కుందూరు జయవీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చురుకుగా తెలంగాన తల్లి విగ్రహ ఏర్పాటు పనులు

## పరిశీలించిన సిఎం రేవంత్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు పనులు చురకుగా సాగుఉతన్నాయి. డిసెంబర్ 9న విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం చురుకుగా సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలో పనులు జరుగుతున్న తీరును పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

# ఇది మీ ప్రభుత్వం..

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- గత ప్రభుత్వానిది ఎప్పుడూ గడీల పాలన • డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,నవంబర్21(ఆర్ఎన్ఎ): ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖాముఖీ కార్యక్రమం కి వచ్చామని తెలిపారు. ప్రలజావాణితో పాటు.. పార్టీ భావజాలం నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడించారు. అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం రాగానే %ట+ూజ% ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలికి వదిలేశారని విమర్శించారు. %దీ=ూ% కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు. మహిళా సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నామన్నారు.

# ఆదానీతో మోడీది ఆర్థిక బంధం

- ఆదానీని వెంటనే అరెస్ట్ చేయాలి
- తెలంగాణలో ఆదానీకి ఇంచుభూమి ఇవ్వలేదు
- కెటిఆర్ వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ మండిపాటు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** దిగ్గజ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ లంచం వ్యవహారం తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తోంది. అదానీ అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. అలాగే ప్రధాని మోదీపైనా నిప్పులు చెరిగారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి తెలంగాణ సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అని కేటీఆర్ ప్రశ్నించడంపై మహేశ్ గౌడ్ స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి కేటీఆర్ విరాళం ఇచ్చినా తీసుకుంటామంటూ ఆయన చురకలు అంటించారు.అదానీ కుంభకోణాన్ని అమెరికా అధికారులు బట్టబయలు చేసినందున వెంటనే అతన్ని అరెస్టు చేయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. అదానీ దాదాపు రూ.2వేల కోట్ల మేర లంచాలు పంచారు. ఆయన అవినీతిపై రాహుల్‌గాంధీ ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ స్పందించలేదు. అర్హత లేకపోయినా అదానీకి రూ.వేల కోట్ల రుణాలు ఇచ్చారు. ప్రధాని మోదీ అండతో అనేక విమానాశ్రయ కాంట్రాక్టులు చేజిక్కించుకుని అవినీతి సామ్రాజ్యం స్థాపించారని అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అదానీపై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ జరిపేందుకు తక్షణమే జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జేపీసీ) ఏర్పాటు చేయాలని కోరారు. 2014 తర్వాత అదానీ సంపద ఎలా పెరిగిందో చూశాం. రూ.100 కోట్ల అవినీతి జరిగిందని చెప్పి సీఎంలను జైల్లో వేశారు. రూ.వేల కోట్ల అవినీతికి పాల్పడిన అదానీపై చర్యలేవని మహేశ్‌కుమార్‌గౌడ్ ప్రశ్నించారు. అదానీకి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంచు భూమి ఇవ్వలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తెలిపారు. నేరం రుజువైతే అదానీతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకుంటామని ఆయన తేల్చి చెప్పారు. అదానీ అరెస్టయితే ప్రధాని మోదీ రాజీనామా తప్పదని టీపీసీసీ చీఫ్ జోస్యం చెప్పారు. అదానీ ఆర్థిక నేరంలో మోదీకీ భాగస్వామ్యం ఉందంటూ మహేశ్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. అదానీని వెంటనే అరెస్టు చేయాలని, లంచం అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ అరెస్టయితే అనేక అంశాలు బయటకి వస్తాయని చెప్పుకొచ్చారు. మోదీ ప్రభుత్వంలో ఆయన వేల కోట్ల లబ్ధి పొందారని, అదానీ ఆగడాలపై రాహుల్ ఎన్నిసార్లు ప్రశ్నించినా మోదీ కనీసం స్పందించలేదని మహేశ్ గౌడ్ మండిపడ్డారు. అర్హత లేకున్నా అదానీ రుణాలు పొందారని, ఆయన వల్ల ప్రజలపై పెను భారం పడిందని ఆగ్రహించారు. అనేక దేశాలనూ అదానీ మోసం చేశారంటూ టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు. కెన్యా దేశం మాదిరిగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదానీతో చేసుకున్న ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. అదానీ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ.. ఢిల్లీలో ఒకలా తెలంగాణలో మరోలా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. అదానీ అవినీతిపరుడు అయినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నీతిపరుడు ఎలా అవుతాడో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి రేవంత్ రెడ్డి సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అంటూ ప్రశ్నించారు. కోహినూరు హోటల్లో మంత్రి పొంగులేటి, అదానీ రహస్య సమావేశం నిజం కాదా అంటూ ధ్వజమెత్తారు. అదానీతో దేశానికి నష్టమైతే తెలంగాణకు నష్టం కాదా అంటూ ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే అదానీతో తెలంగాణ సర్కార్ చేసుకున్న ఒప్పందాలు వెంటనే రద్దు చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మహారాష్ట్ర వెళ్లి అదానీని గజదొంగ అని చెప్పిన రేవంత్.. తెలంగాణలో మాత్రం ఆయనకు గజమాల వేశారంటూ ధ్వజమెత్తారు.



# చెరువుల ఆక్రమణలపై హైడ్రా దృష్టి

## అధికారులతో కీలక సమావేశంలో నిర్వహించిన రంగనాథ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఇకపై చెరువులు అన్యాక్రాంతం కాకుండా హైడ్రా చీఫ్ రంగనాథ్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. హైడ్రా ఈ ఏడాది జూలైలో ఏర్పడిందని.. అర్బన్ డిజాస్టర్స్, ఎంక్రోచ్‌ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. శుక్రవారం బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు కమిషనర్ రంగనాథ్ కీలక సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ ఈఎన్సీలు, ఇరిగేషన్ సీఈలు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సీనియర్ అధికారులతో సమీక్ష సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కనుమరుగైన చెరువులపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడారు. చెరువులకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను అధికారులు నిర్ణయించారు.'ఐఎండీ 1875లో ఏర్పడింది. హైడ్రా జీహెచ్ఎంసీలో భాగం కాదు. ఇది వరకు ఈవీడీఎం పేరుతో జీహెచ్ఎంసీలో భాగంగా ఉండేది.. అప్పుడు ఐఏఎస్‌లు, కమిషనర్లు ఉండేవారు. ఇప్పుడు సెపరేట్ వింగ్‌గా ఏర్పడింది. హైడ్రాకు మొదటి కమిషనర్‌గా ఉండటం సంతోషంగా ఉంది.దేశంలోనే మొదటి సారి హైడ్రా తీసుకొచ్చారు. కేవలం జీహెచ్ఎంసీలో మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న మరో 27 మునిసిపాలిటీల పరిధిలో హైడ్రా పనిచేస్తుంది.. వాటర్ బాడీస్, గవర్నమెంట్ ల్యాండ్స్, పబ్లిక్ అసెట్స్, లేక్స్ ఆక్రమణలకు గురవుతున్నాయి.. వాటికోసం హైడ్రా పనిచేస్తుంది. హైదరాబాద్ అంటేనే గొలుసు కట్టు చెరువులు.. ఒక చెరువుకు మరో చెరువుకు కనెక్టివిటీ ఉండేది..ఇప్పుడు కనెక్టివిటీ లేదు. నాలాలు కూడా సరిగా లేవు. గట్టి వర్షం పడితే ముంపుకు గురవుతాయి..దివి సీమ ఉప్పెన వచ్చినప్పుడు 10వేల మంది చనిపోయారు.



పేదరికం వల్ల చాలామంది ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోయారు.'ఐఎండీ వల్ల ముందే ఊహించగలుగుతున్నారు.. డిజాస్టర్స్‌లో కూడా మార్పులు వస్తున్నాయి..దేశంలో అర్బనైజేషన్ పెరుగుతుంది.తెలంగాణలో అర్బనైజేషన్ పెరుగుతుంది. వెహికిల్ పాపులేషన్ 80 లక్షలుగా ఉంది. సిటీ ట్రాఫిక్ అడిషినల్ సీపీగా కూడా ఉన్నాను. 2, 3 సెంటిమీటర్ల వర్షం పడితే మూడు, నాలుగు గంటలు ట్రాఫిక్ జామ్ అవుతుంది. మెట్రో సిటీలలో వాతావరణ మార్పులు ఎక్కువగా ఉన్నాయి. క్లౌడ్ బరస్ట్స్ కూడా పెరుగుతున్నాయి. నాలాలు, చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి.. వర్షం పడినప్పుడు వరద నీరు ఇంకడానికి చాలా సమయం పడుతుంది. సాయంత్రం 4, 5 గంటలకు వర్షం పడితే భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.. ఆ నీరు ఇంకడానికి మార్గాలు లేవు.. సిటీలో 150 వాటర్ లాగింగ్స్ ఉన్నాయి. అర్బన్ డిజాస్టర్‌ల మీద ఫోకస్ పెట్టాలి.157 ఏడబ్ల్యూఎస్ స్టేషన్స్ ఉన్నాయి.. ఇంకా కావాలి. ప్రతి 15నిమిషాలకు బెంగుళూరులో ఏడబ్ల్యూఎస్ స్టేషన్‌ల నుంచి డేటా కలెక్ట్ చేస్తారు.. మనం కూడా దీనికి మారాలి. సిటీలో వెదర్ రెడర్స్ కావాలి..జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి హిల్ ఏరియాల్లో పెట్టాల్సిన అవసరం ఉంది.

# వచ్చే నెల తొలివారంలో టీజీపీఎస్సీ గ్రూప్ 2 హాల్ టికెట్లు విడుదల

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇప్పటికే టీజీపీఎస్సీ విడుదల చేసిన సంగతి తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఆయా రోజుల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్ 1, 3 పరీక్షలు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్ 2, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక గ్రూప్ 2 పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను డిసెంబర్ 9 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని టీజీపీఎస్సీ తెలిపింది. ఈ మేరకు తాజాగా ప్రకటన జారీ చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 783 గ్రూప్ 2 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలకు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న సంగతి తెలిసిందే.మొత్తం 18 విభాగాల్లో 783 పోస్టులను టీజీపీఎస్సీ భర్తీకి గత ఏడాది గ్రూప్ 2 ఉద్యోగ ప్రకటన జారీచేసిన సంగతి తెలిసిందే. 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు కూడా స్వీకరించింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,51,943 మంది అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు.

# మాజీ ఎమ్మెల్యేతో నాకు ప్రాణహాని..

## బీఆర్ఎస్ నేతపై ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆరోపణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తమ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, తమ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యేతో ప్రాణహాని ఉందంటూ.. ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో.. మాజీ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వరంగల్ జిల్లా మానుకోటలోని సుబేదారి పోలీస్ స్టేషన్ లో మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై భూ ఆక్రమణ కేసు నమోద కావడం.. జిల్లాలో సంచలనంగా మారింది. అధికారాన్ని అడ్డంపెట్టుకుని నాయకులు చేసిన దందాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇప్పటికే.. తెలంగాణ వ్యాప్తంగా అనేక నగరాలు, పట్టణాల్లో గత ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న నాయకుల అక్రమాలు, కబ్జాలు వెలుగు చూస్తున్నాయి. ఆ కోవలోనే మానుకోట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శంకర నాయక్ పై భూ ఆక్రమ కేసు నమోదైంది. కష్టపడి సంపాదించుకున్న ఆస్తుల్ని శంకర్ నాయక్ బలవంతంగా లాక్కోవాలని చూస్తున్నాడంటూ ఓ బాధితుడు పోలీసులకు విన్నవించుకోగా, అతనితో తన కుటుంబానికి ప్రాణహాని ఉందని భయపడిపోతున్నాడు. పైడిపల్లిలోని ప్రశాంతి నగర్ కు చెందిన ప్రభుత్వం ఉపాధ్యాయురాలు రుద్రోజు పద్మావతి అనే మహిళకు న్యూ శాయంపేటలోని, దుర్గాదేవీ కాలనీలో 497 గజాల స్థలం ఉంది. ఈ స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకున్నారు. ఆ స్థలంలోనే కంటైనర్ ను ఏర్పాటు చేసుకుని అందులో కొన్ని సామాన్లు సైతం ఉంచుకున్నారు. ఆ స్థలంపై కన్నేసిన మాజీ ఎమ్మెల్యే.. అక్కడికి తన మనుషుల్ని పంపించి.. స్థలాన్ని కబ్జా చేశాడు. తన స్థలం చుట్టూ ప్రహరీ గోడను కూల్చి మరీ వేరే వాళ్లు ప్రవేశించడంతో.. అదేమని అడిగిన పద్మావతిపై తన అనుచరులతో దాడి చేశాడని.. బాధితురాలు పోలీసుల వద్ద వాపోయింది. తనకు పెళ్లి కానుకగా తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తిని.. ఇలా ఓ మాజీ ఎమ్మెల్యే కబ్జా చేయడంతో ఆ కుటుంబం లబోదిబోమంటోంది. ఈ స్థలాన్ని ఎలాగైనా తమనుంచి లాక్కోవాలని చూస్తున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గతేడాది సైతం తన మనుషుల్ని పంపించి.. తమపై దౌర్జన్యం చేయించాడని బాధితురాలు చెబుతోంది. అప్పట్లో సైతం స్థానిక పోలీస్ స్టేషన్ లో క్రైమ్.నంబర్ 789/2023 న కేసు నమోదైందని, అయినా.. ఇప్పుడు మళ్లీ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నాడని విలపిస్తున్నారు.శంకర్ నాయక్, అతని అనుచరుల నుంచి తమకు ప్రాణహాని ఉందని భయపడుతున్న బాధితురాలు పద్మావతి.. ప్రభుత్వం స్పందించి తన భూమిని తనకు ఇప్పించాలని ప్రాధేయపడుతోంది.

ఎడిటోరియల్




# ఎగ్జిట్ పోల్స్ ఫలితాల పట్ల ప్రజల్లో పెరుగుతోన్నఅనాసక్తత

**దే**శంలోనే కాదు ఎక్కడ ఎన్నికలు జరిగినా సర్వే సంస్థల ద్వారా ప్రజాభిప్రాయంపై ముందే ఒక అంచనా వస్తుంది. అయితే గత కొన్నేళ్లుగా ఈ సర్వే అంచనాలు తలకిందులవుతున్నాయి. వాటిలో ఖచ్చితత్వం లోపించింది. దాంతో ప్రజలు సర్వే ఫలితాల పట్ల ఆసక్తిని కోల్పోతున్నారు. ఇటీవల

ముగిసిన అమెరికా అధ్యక్ష ఎన్నికలతో పాటు .. మన దేశంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు.. ఇటీవలి హర్యానా, జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు అందుకు తాజా ఉదాహరణలు. అమెరికా అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్, డెమాక్రాటిక్ పార్టీ అభ్యర్థి కమలా హ్యారిస్ మధ్య హోరాహోరీ తప్పదని దాదపు అన్ని సర్వేలు చెప్పాయి. కానీ ఫలితం అందుకు భిన్నంగా వచ్చిం ది. ట్రంప్ బంపర్ మెజార్టీతో గెలిచారు. అలాగే, ఈ ఏడాది జరిగిన మన దేశ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు నల్లేరు మీద నడక అన్నారు. గత రెండు ఎన్నికల్లో కంటే ఈ సారి ఇంకా ఎక్కువ సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. చివరకు ఏమి జరిగిందో తెలుసు. ఏపీ ఎన్నికల్లో కూడా అన్ని అంచనాలు తప్పి టీడీపీ దాని మిత్రపక్షాలు కనివిని ఎరుగని గెలుపును సొంతం చేసుకున్నాయి. అలాగే అత్యంత తాజాగా హర్యానా అసెంబ్లీ ఎన్నికలలో కాం గ్రెస్ విజయం తథ్యమని దాదాపు అన్ని సర్వే సంస్థలు ముక్తకంఠంతో ఘోషించాయి. చివరకు ఏమి జరిగింది? బీజేపీ అఖండ విజయం సాధించింది. సాధారణ సర్వేలు లెక్కతప్పితే అనుకోవచ్చు ..కానీ ఎన్నికలు ముగిసిన వెంటనే జరిపే ఎగ్జిట్ పోల్స్ లెక్కలు కూడా ఘోరంగా తప్పుతున్నాయి. అందువల్ల ప్రజలు మునపటిలా ఇప్పుడు ఎగ్జిట్ పోల్ ఫలితాల పట్ల ఆసక్తి ప్రదర్శించటం లేదు. తాజగా వెల్లడైన మహారాష్ట్ర, ఝార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ పట్లను ఎవరూ పెద్దగా పట్టించుకోవట్లేదు. ఇటు రాజకీయ నేతలు, అటు ప్రజల్లో కూడా దీనిపై పెద్ద చర్చ లేదు. చర్చలు కేవలం మీడియా సంస్థలకే పరిమితమయ్యాయి. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ ఎగ్జిట్ పోల్స్ పై టీవీ డిబేట్లకు దూరంగా ఉంది. కాగా, మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని ఎక్కువ సర్వేలు అంచనా వేశాయి. 288 స్థానాలు కలిగిన మహారాష్ట్ర అసెంబ్లీలో కనీస మెజార్టీ సాధించాలంటే 145 సీట్లు గెలవాలి. బీజేపీ నేతృత్వంలోని కూటమి 150 నుంచి 170 స్థానాలు గెలుచుకునే అవకాశముందని మాట్రిజ్ సర్వే అంచనా వేసింది. కాంగ్రెస్ కూటమి 110 నుంచి130 స్థానాలు సాధించవచ్చని అంచనా వేసింది. ఇతరులు 8 – 10 సీట్లు గెలుచుకోవచ్చని తెలిపింది. పీపుల్స్ పల్స్ అంచనా ప్రకారం, మహాయుతి 182 స్థానాల్లోనూ, మహా వికాస్ అఘాడీ 97 స్థానాల్లోనూ గెలిచే అవకాశముంది. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి 152 – 160 స్థానాలను సాధించే అవకాశముందని, కాంగ్రెస్ నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ 130 – 138 స్థానాల్లో గెలిచే అవకాశముందని చాణక్య స్ట్రాటజీస్ అంచనా వేసింది. మహాయుతి 137– 157 సీట్లు, మహా వికాస్ అఘాడీ 126–146 స్థానాలు గెలుచుకునే అవకాశముందని పీ? మార్క్ సర్వే పేర్కొంది. లోక్‌షాహి–మరాఠి–రుద్ర సర్వే అంచనాల ప్రకారం, మహాయుతి 128 – 142 స్థానాల్లో, ఎంవీఏ 125 ? 140 సీట్లలో గెలుపొందే అవకాశముంది. టైమ్స్ నౌ–జేవీసీ అంచనా ప్రకారం, మహాయుతి 150–167 సీట్లు, ఎంవీఏ 107–125 స్థానాలు, ఇతరులు 13 నుంచి 14 సీట్లు గెలుచుకునే అవకాశముంది. ఇక, ఝార్ఖండ్‌లోని 81 అసెంబ్లీ స్థానాలకు రెండు విడతల్లో పోలింగ్ జరిగింది. ఝార్ఖండ్‌లో దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్ సర్వేలూ.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందన్న అంచనాలను వెలువరించాయి. ఎన్డీఏకు 42–47 సీట్లు రావొచ్చని మాట్రిజ్ సర్వే అంచనా వేసింది. జేఎంఎం

నేతృత్వంలోని ఆల్ ఇండియా కూటమికి 25–0 సీట్లు, ఇతరులకు 1–4సీట్లు వచ్చే అవకాశం ఉందని చెప్పింది. పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్స్ అంచనా ప్రకారం, ఎన్డీఏకు 42–48 సీట్లు, ఇండియా కూటమికి 16–23 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ÷ఖటికి భిన్నంగా ఝార్ఖండ్‌లో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉందని యాక్సిస్ మై ఇండియా అంచనా వేసింది. ఇండియా కూటమి 53 స్థానాలు, ఎన్డీఏ 25 స్థానాలు గెలుచుకోవచ్చని ఈ సర్వే తెలిపింది. ఝార్ఖండ్‌లో ఎన్డీఏ 45 నుంచి 50 సీట్లు సాధించే అవకాశం ఉందని చాణక్య స్ట్రాటజీస్ అంచనా వేసింది. ఇండియా కూటమి 35–38 సీట్లు, ఇతరులు 3–5 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది. టైమ్స్ నౌ–జేవీసీ సర్వే, ఎన్డీఏ 40–44 స్థానాలతో ముందంజలో ఉంటుందని, ఇండియా కూట మి 30–40 స్థానాలు గెలుచుకునే అవకాశముందని, ఇతరులు ఒక చోట గెలుపొందుతారని అంచనావేసింది. ఈ నెల 23న ఎన్నికల ఫలితాలు వెల్లడవుతాయి. ఈసారైనా ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమవుతాయో లేదో చూడాల్సివుంది.



# గుదిబండగా ఎన్నికల హామీలు !

**ఎ**న్నికల్లో వాగ్దానాలు చేయడం ఎంత సులువో..వాటిని అమలు చేయడం అంత కష్టం అని సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పుడిప్పుడే తెలిసొస్తోంది. రైతురుణమాఫీపై ఎంతగా విమర్శలు వస్తున్నాయో చెప్పలేం. దానిని సమర్థంగా తిప్పి కొట్టలేక పోతున్నారు. ఇకపోతే దుబారా ఖర్చులు తగ్గించుకుని అభివృద్ధికి బాటలు వేయాలి. పేదల జోలికి వెళ్లకుండా చూసుకోవాలి. హైడ్రాను కేవలం ఉన్నతవర్గాల ఆక్రమణలకే పరిమితం చేయాలి. పేదలకు ప్రత్యామ్నాయం చూపి ముందుకు సాగాలి. అలాగే తొలుత అభివృద్ధి పనులకు పెద్దపీట వేయాలి. రుణాల జోలికి వెళ్లకుండా, ప్రజలపై భారం మోపకుండా, గుదిబండ గా ఉన్న పథకాలను ముందు పక్కన పెట్టే ప్రయత్నం చేయాలి. విద్యా, వైద్య రంగాల్లో చర్యలను ఆహ్వానించాల్సిందే. అయితే నేటికీ వైద్యరంగం వెక్కిరిస్తోంది. ప్రైవేట్ వైద్యానికే ప్రజలు మొగ్గు చూపుతున్నారు. అందువల్ల క్షేత్రస్థాయిలో దీనిని ప్రథమంగా సంస్కరించాలి. ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయాలి. ఆస్పత్రులను బలోపేతం చేయాలి. ఇలా చేయడం వల్ల ఆరోగ్య రంగం బలోపేతం అవుతుంది. ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లేలా చేయాలి.అప్పుడే ప్రభుత్వంపై భారం తగ్గగలదు. కానీ అలా చేసే దమ్ము కనిపించడం లేదు. అందులోనూ కాంగ్రెస్‌లో కుమ్ములాటలు, వర్గాలు ఎప్పుడూ మేల్కొని ఉంటాయి. నాయకుడిని సులువుగా పనిచేయ కుండా చేస్తారు. అలా కాకుండా నాయకత్వ లక్షణాలతో కాంగ్రెస్‌లో పులిలా నిలబడ్డది ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒక్కరే. ఎంతో బలమైన నేతగా ఉన్న చెన్నారెడ్డిని సైతం అప్పట్లో ముప్పుతిప్పలు పెట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డికి కూడా అలాంటి ముప్పే పొంచి ఉంది. ఆయన చుట్టూ ముళ్ల కంచెలే ఉన్నాయి. ఓ వైపు కేబినేట్‌లో ప్రతి ఒక్కరూ తమకుతాము సిఎంగా ఊహించుకుంటూ పోతున్నారు. అందుకే బలమైన నిర్ణయాలతోనే ప్రజల్లో నేతగా నిలబడే ప్రయత్నం చేయాలి. ధరణి,రేషన్ కార్డులు, ఇళ్లు వంటివన్నీ త్వరగా పూర్తి చేసే ప్రయత్నం చేయాలి.వాటిని అమలు చేసేందుకే సత్తా కావాలి. అందునా తెలంగాణలో ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దారుణం గా ఉంది. గత ప్రభుత్వం 14లక్షల కోట్లు అప్పుల్లో ఉంచిందని ప్రభుత్వమే ఆరోపిస్తోంది. ఈ క్రమంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన సిఎం రేవంత్ రెడ్డికి ఎన్నికల హామీలను అమలు చేయడం అంత సులభం కాదు. ఎందుకంటే ఖజానా నిండుకుని ఉంటే ఇది పెద్ద సమస్య అయ్యేది కాదు. కొన్ని గ్యారెంటీ లను అమలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందున్నది ముసళ్ల పండగే అని చెప్పుకోవాలి. ముళ్లకంచెల ను దాటాలి. ప్రధానంగా రైతులకు 2లక్షల రుణమాఫీ, రైతుబంధు పంపిణీని పూర్తి చేయాల్సిన కార్యక్రమాల్లో విమర్శలు రాకుండా చూడాలి.. ఈ హామీలను ప్రభుత్వంలోకి రాగానే నెరవేరుస్తామని మాట ఇచ్చారు. ఈ క్రమంలో రైతుబంధు ఎప్పుడు జమ చేస్తారో చెప్పాలని అప్పులు చేసిన నేతలు విమర్శిస్తున్నారు. పదేళ్ల దరిద్రపు వారసత్వాన్ని అందించిన బిఆర్ఎస్ ఇప్పుడు తమ హయాంలో ఉన్న సమస్యలపైనే నిలదీయడం సిగ్గుచేటు. స్కూళ్లు, కాలేజీలు, హాస్టళ్లు, ఆస్పత్రులల్లో సమస్యలు ఈనాటివి కాదు. ఇవన్నీ మరని బిఆర్ఎస్ నేతలు అప్పుడే డిమాండ్లు మొదలు పెట్టారు. ప్రధానంగా రైతుబంధుతో పాటు ధాన్యం కొనుగోళ్లపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఇచ్చిన మాట ప్రకారం రైతుబంధు ఎప్పట్నుంచి ఇస్తారో అసలుసిసలు రైతులకు స్పష్టత ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుబంధును ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పారు. చిన్న,సన్నకారు రైతుల వివరాలను సేకరించి వారికే పట్టం కట్టాలి. అలాగే ఇలాంటి ఉదార పథకాలకు పాతర వేయాలి. రూపాయి కిలో బియ్యం పక్కన పెట్టాలి. హైడ్రా కారణంగా వస్తున్న విమర్శలను సమర్థంగా ఎదుర్కోవాలి. ఇదంతా ఒక ఎత్తయితే..

కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆర్థిక స్థితిని చక్కదిద్దుకుంటూనే.. పార్టీని సమన్వయం చేసుకుంటూ సాగాల్సిన అవసరం సిఎం రేవంత్ ముందుంది. ఎన్నికలకు ముందునుంచే అనేక సందర్భాల్లో ప్రభుత్వం వస్తే ఎలా చేస్తామో..ఎలా ముందుకు వెళతామో అన్న స్పష్టమైన విధానాలను రేవంత్ రెడ్డి ప్రకటించారు. బహుశా ఆయన మదిలో ఇవన్నీ అమలు చేయడమెలా అన్న ప్రణాళిక ఉండివుంటుంది. ప్రభుత్వపరంగా ఇవన్నీ చేయడం ఒక ఎత్తయితే పార్టీలో అందరినీ కూడగట్టుకుని పోవాల్సి ఉంటుంది. పదవుల మీద ఆశతో చాలామంది ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కొద్దిపాటి మెజారిటీ మాత్రమే లభించడంతో పాటు, పార్టీ కోసం శ్రమించిన వారు అనేకులు బయట ఉన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలు అందరినీ సమన్వయం చేసుకుంటూ వెళ్లడం కత్తిమీద సాములాంటిది. కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ రెడ్డికి పూర్తి అండగా ఉన్నప్పటికీ శాసనసభ్యులను విశ్వాసంలోకి తీసుకుని కదలాల్సి ఉంటుంది. సుస్థిర, సమర్థ ప్రభుత్వాన్ని అందించడం ద్వారా ముందుకు సాగడం ప్రస్తుతం రేవంత్ రెడ్డికి కత్తి మీద సాము లాంటిదే. సొంత పార్టీ నుంచి ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడం ఒక ఎత్తయితే..విపక్ష బీఆర్ఎస్ విసిరే సవాళ్లను కూడా పసిగట్టి ముందుకు సాగాల్సిన ఉంటుంది. గెలిచినా అధికారం కోల్పోయామన్న విపక్షంలో ఉన్న ఎమ్మెల్యేల బాధ మరో వైపు ఉన్న ప్రస్తుత తరుణంలో ఇప్పుడంతా ఎవరు ఎటువైపు దూకుతారన్న చర్చ తెలంగాణలో ప్రధాన అంశంగా ఉంది. గతంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన పలువురు బిఆర్ఎస్‌లో చేరారు. వారంతా ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యేలుగా గెలిచి విపక్షంలో ఉన్నారు. ఎందుకంటే పార్టీ మారడం ఎంత సులువో గతంలో బిఆర్ఎస్ దారిచూపింది. అందుకే కాంగ్రెస్ ముందు జాగ్రత్తగా కొందరు ఎమ్మెల్యేలను చేర్చుకునే ప్రయత్నాలు చేసింది. అయితే మిగతా వారు అంతా కట్టగట్టుకుని వస్తారని భావించారు. కానీ అలాంటి అవకాశం లేకుండా బిఆర్ఎస్ జాగ్రత్తలు తీసుకుంది. ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేసింది. కాంగ్రెస్ పార్టీలో అధిష్ఠానం మాటే శిరోధార్యం. అటు వారిని మెప్పించాలి. అధిష్టానానికి అందే ఫిర్యాదులకు సమాధానం ఇవ్వాలి. అలాగే ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఇవన్నీ కనిపెట్టుకుని రేవంత్ రెడ్డి ముందుకు సాగాలి. అప్పుడే సమర్థుడైన నేతగా సాగుతారు. ప్రజాదర్బార్ నిర్వహించడం, విద్యుత్ శాఖ పనితీరును సమీక్షించడం, చకచకా నిర్ణయాలు తీసుకోవడం వంటి చర్యల ద్వారా రేవంత్ రెడ్డి ప్రస్తుతానికి దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డికి తన పదవిని సుస్థిరం చేసుకోవడంతో పాటు హామీలు అమలు చేయడం ద్వారా ఎదురులేని నేతగా ఎదగడానికి కృషి చేయాలి. తక్కువ సమయంలో ఇచ్చిన హామీలను చకచకా అమలు చేయగలగాలి. తానేమిటో నిరూపించుకుని ప్రజలతో మంచి అనిపించుకోవాలి. కేసీఆర్‌ను మించిన నేతగా పేరు తెచ్చుకుంటేనే రాజకీయంగా రేవంత్ నిలదొక్కు కోగలడు. అందుకే కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూనే.. తాను మరింత బలపడాల్సిన పరిస్థితి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉంది.

## కులాల కుంపట్లు రగిలించడమే లక్ష్యంగా రాజకీయాలు

కులాల కుంపట్లు రగిలించడమే లక్ష్యంగా రాజకీయాలు నడుస్తున్నాయి. బిసి కులగణనే ఇందుకు నిదర్శనం.దేశంలో పౌరులంతా ఒక్కటే అన్న భావన రాకుండా రాజకీయ పార్టీలు చాలా తెలివిగా తమ చాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. ప్రజల్లో కులమతాలు, వర్గ విభేదాలు లేకుండా అంతా భారతీయులమే అన్న భావన లేకుండా చేస్తున్న వారిలో విపక్షాలు ముందు వరసలో నిలుచున్నాయి. అందుకే వారు తమ ఓటు బ్యాంక్ రాజకీయాలను ప్రయోగిస్తున్నారు. ప్రజలు ఎప్పటికీ ఒక్కటి కాకుండా చూసుకోవడం వాటి లక్ష్యంగా కని పిస్తోంది. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో రాజకీయపార్టీలు అనుసరిస్తున్న తీరు దేశద్రోహ చర్యగానే భావించాలి. ఎందుకంటే ఏ దేశంలో అయినా ప్రజలందరికీ ఒకేరకమైన హక్కులు ఉంటాయి. ఒకే రకమైన చట్టాలు ఉంటాయి. కానీ ఏం దౌర్భాగ్యమో భారత్‌లో మాత్రమే ఇలా వేర్వేరుగా చట్టాలు ఉంటాయి. ఉండాలని కమ్యూనిస్ట, కాంగ్రెస్ పార్టీలు కోరుకుంటున్నాయి కూడా. చట్టాలు ఒకేరకంగా ఉండడానికి వీలులేదన్న కుత్సిత భావనలో రాజకీయపార్టీల నేతలు ఆలోచిస్తున్నారు. ఈ విషయంలో కమ్యూనిస్టులంత గోడవాటం గాళ్లు ..దేశంలో మరొకరు ఉండరు. చైనా, రష్యా, క్యూబా గురించి మాట్లాడుతున్న ఎర్ర జెండా వాళ్లకు భారత్‌లో మాత్రం ప్రజలందరి రక్తం ఒక్కటే అన్న సోయి ఉండదు.ఎవరి రక్తం వారిదే అన్న వాదన లో ఉంటారు. ఉపన్యాసాలు ఇచ్చే సమయంలో

మాత్రం మనమంతా ఒక్కటే.. మనందరిలోని రక్తమంతా ఒక్కటే అంటారు. కులమతాల అడ్డుగోడలు తొలగాలనేది వారే.. కులమాతాలకు అనుగుణంగా చట్టాలు ఉండాల్సింది అని పట్టుబడేది వారే.ఇలా అయితే దేశం మరో వందేళ్లయినా అభివృద్ధి చెందదని గుర్తించాలి. కమ్యూనిస్టులు.. వారిని అనుసరిస్తున్న వారు తమ ఆలోచనా ధోరణి బూజుపట్టిందన విషయం తెలుసు కోవడం లేదు. ఉమ్మడి పౌరస్మృతి విషయంలో వారు ఆడుతున్ననాటకాలు దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి తప్ప మరోటి కాదు.

# విపక్షనేతగా కెసిఆర్ వైఫల్యం

## కనీస మర్యాద పాటించడంలో విఫలం అధికారం లేకపోతే బయటకు రాని వైనం

**కె**సిఆర్ తీరు ఎవరికీ అర్థం కావడం లేదు. ప్రతిపక్ష నేతగా ఉన్నా ప్రజల్లోకి రావడం లేదు. అంతా కొడుకు, అల్లుడు చూసుకుంటున్నారు. అధికారం కోల్పోవడంతో ఇక ప్రజలతో తనకేమి పని అన్న ధోరణిలో ఉన్నట్లుగా ఉన్నారు. బిఆర్ఎస్ కూడా విమర్శలే లక్ష్యంగా పని చేస్తోంది. తమ హయాంలో భ్రష్టు పట్టించిన అంశాలకు సమాధానాలు చెప్పడం లేదు. వారసత్వంగా అందించిన సమస్యలపైనా చర్చించడం లేదు. ప్రతిరోజూ కెటిఆర్, హరీష్ రావులు అనేక సమస్యలు ప్రస్తావిస్తూ దాడి చేస్తున్నారు. ఇవన్నీ పదేళ్లుగా తమ హయాలంలో ఉన్నవే అని గుర్తించ లేక కాదు. తప్పులను రేవంత్ ఖాతాలో వేయాలన్న దుర్బుద్ధి తప్ప మరోటి కాదు.



అదే సమయంలో ఎర్రవెల్లి ఫామ్ హౌజ్‌లో కెసిఆర్ విశ్రాంతి కొనసాగిస్తున్నారు. తొలినాళ్లలో ప్రగతి భవన్‌లో ఒక్కనాడు కూడా సామాన్యుల కు ప్రవేశం లేకుండా చేశారు. అలాంటి కేసిఆర్‌కు ప్రజల మీద హఠాత్తుగా ప్రేమ పుట్టుకు వచ్చింది. అధికారం పోయిన వెంటనే ఎర్రవెల్లికి బస్సులు వేసుకుని సామాన్యులు తమకుతాముగా పరుగెత్తుకుంటూ వచ్చారు. వారిని సాదరంగా ఆహ్వానించి భోజనాలు పెట్టించారు. ఓటమి చెందినా హుందాగా స్వీకరించలేక పోయారు. పదేండ్ల పాటు తనకు అధికారం చేయడానికి అవకాశం ఇచ్చిన ప్రజలకు కనీసం ధన్యవాదాలు తెలియజేయలేదు. ప్రజాతీర్పును స్వీకరిస్తున్నానని ప్రకటించలేదు. విజయం సాధించిన కాంగ్రెస్‌కు నోటిమాటగా నైనా శుభాకాంక్షలు తెలియజేయలేదు. సాధారణంగా కొత్త ముఖ్యమంత్రి ఎవరైనా దిగిపోతున్న సిఎం శుభాకాంక్షలు, అభినందనలు తెలుపుతారు. ఆ కనీస మర్యాదను కూడా కెసిఆర్ పాటించలేదు. పది నెలలు గడిచినా కెసిఆర్ తను నిర్మించుకున్న సౌధం నుంచి ప్రజల్లోకి రావడం లేదు. ప్రజల సమస్యలను చర్చించడం లేదు. ఫామ్‌హౌస్‌కు బలవంతంగా తీసుకుని వచ్చిన వారిని మాత్రం కేసీఆర్ కలుసుకున్నారు. ఏదేమైనా కేసీఆర్ వ్యవహరించిన తీరు మాత్రం తెలంగాణ ప్రజలను కూడా అవమానించడమే. ప్రజల తీర్పు పట్ల ఆయన అసంతృప్తిగా ఉన్నా...అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ప్రజలకోసం పోరాడే నేతగా నిరూపించుకోవాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. విపక్ష నేతగా తన బాధ్యతను నిర్వహించాలి. మంచి సలహాలు ఇచ్చి తెలంగాణ అభివృద్ధిలో భాగం కావాలి.

# రాష్ట్ర ప్రభుత్వం జీవో 60 అమలు చేయాలి

## తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి




గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 60ను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి అన్నారు. సోమాజిగూడలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా సంఘం చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ డివిజన్ (హెచ్‌ఎండబ్ల్యుఎస్‌అండ్‌ఎస్‌బీ) పరిధిలో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. గత ప్రభధుత్వం 11%-7-%21లో జీవో నెంబర్ 60ను విడుదల చేయడం జరిగిందన్నారు. జీవో ప్రకారం వాటర్ సప్లై(పంప్ ఆపరేటర్స్), సూపర్ వైజర్లకు 19500, కంప్యూటర్ ఆపరేటర్లకు 22,750 కనీస వేతనాలు అమలు ఏయాలన్నారు. ఇప్పటి వరకు కార్మికులకు ఇస్తున్నటువంటి కనీస వేతనాలు తక్కువగా ఇస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులందరికి కనీస వేతనాలు అమలు పరచాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో జీవించాలంటే కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురై అప్పుల పాలు అవుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గత ప్రభుత్వం జీవో 60ను విడుదల చేయడం మాత్రమే చేసిందని కార్మికులకు అమలు పరచకుండా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి కార్మికులు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ ప్రజాపాలనలో కార్మికులకు జీవో నెంబర్ 60ను అమలు చేసి అదే విధంగా 2021 సంవత్సరంలో విడుదలైనప్పటి నుంచి కార్మికులకు ఏరియర్స్ కూడా ఇవ్వాలని కోరారు. దీనికి ప్రణాళిక సంఘం చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీరు ఇచ్చినటువంటి వినతిపత్రం సమస్యల మీద చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు శ్రీనివాస్‌రెడ్డి, రాజు, బసవరాజ్ తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాలువ సుజాత కి పసుమర్తి శ్రీనివాస్ వినతి



పాలేరు, క్రైమ్ మిర్రర్ : నేలకొండపల్లి వాసవి భవన్ అధ్యక్షులు పసుమర్తి శ్రీనివాస్ నిన్న ఖమ్మం పర్యటనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాలువ సుజాత కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగ వాసవి భవన్ స్థలము మరియు అందులోని రైస్ మిల్ ఆర్యవైశ్య కళ్యాణ మండపంకై కొనుగోలు చేసి రిజిస్టర్ చేపించకుండా బైలా రిజిస్టర్ చేపించకుండా కొంతమంది పెద్దలు ఆర్యవైశ్య ఉమ్మడి ఆధాయం వారి చేతిలో ఉండాలని కుట్రతో చేస్తున్న పనులకు అడ్డుకట్ట వేయాలని ఉద్దేశ్యంతో గత 8 సంవత్సరాలుగా వాసవి భవన్ మీటింగ్ పెట్టకుండా లెక్కలు చెప్పకుండా వారి ఇష్టాను సారంగా చేస్తూ నిధులు పక్క దారి పడుతున్నాయని వాసవి భవన్ రిజిస్టేషన్ బైలా రిజిస్ట్రేషన్ అకౌంట్ బిలిటీ లీగల్ గా ఉండాలని అధ్యక్ష వాసవి భవన్ ఎన్నికల్లో గెలిచి అధ్యక్షునిగా బాధ్యతలు తీసుకున్నాను. కాని పేదవాడు అనే సాకులో 3 నెలలుగా నాకు భాధ్యతలు ఇవ్వకుండా బ్యాంకు లావాదేవీలు జరపకుండా కుట్ర చేసారు. 3 నెలల తరువాత బాధ్యతలు, వాసవిభవన్ అభివృద్ధి గురించి సభ్యులకు తెలియజేస్తు ఆధాయ ఖర్చులు వాట్సప్ గ్రూపులు, మీటింగ్ ద్వారా తెలియజేశాను. వాసవి భవన్ బైలా రిజిస్ట్రేషన్ కోసం చట్ట బద్ధంగా ముందుకు వెళ్లామని చర్చకు ఆహ్వానించాను. ఇది నచ్చని పెద్దలు వాసవి భవన్ ఇక వారి చేతుల నుంచి వెళ్ళు పోతుందని కుట్ర చేసి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు అనుమా వనమా వేణుగోపాల రావు (సూరి)తో ముందుగానే మాట్లాడుకొని కమిటికి అధ్యక్షులకి విభేదాలు ఉన్నాయి. అని వాటిని సాకుగా చూపి నన్ను వాసవి భవన్ అధ్యక్ష పదవి నుండి పక్కకు పెడుతున్నాం.ఇప్పుడు అడక్ కమిటీ అని అప్పటికప్పుడు నిర్ణయించి వాసవి భవన్ కు సంబంధించిన పుస్తకాలు లావాదేవీలు పుస్తకాలు రసీదు బుక్, డే బుక్లు బైలా తీర్మాణం సంబంధించిన అన్ని స్వాధీనం చేసుకొని నాకు జిల్లా అధ్యక్షులుగా అధికారం ఉంది అని కమిటీ ని ఏర్పాటు చేసే హక్కు ఉందని వారించి అడక్ కమిటీకీ బాధ్యతలు ఇచ్చి నన్ను అవమానించిడం జరిగిందని నాకు వాసవి భవన్ అధ్యక్ష బాధ్యతలు ఇంకా రెండు సంవత్సరాలు పదవి ఉన్నది. కావున నాకు బాధ్యతలు ఇప్పించి వాసవి భవన్ బైలా రిజిస్ట్రేషన్ కి వాసవి భవన్ అభివృద్ధికి సహకరించగలరని విన్నవించారు.



# సర్వే వివరాలు నమోదు చేసేందుకు ఆపరేటర్లుకు శిక్షణ

## బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర

గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరిస్తు తమ వివరాలను నమోదు చేసుకుంటున్నారని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22 డివిజన్‌ల నుంచి స్వీకరించిన సర్వే ఫారంలను ఆన్‌లైన్ నమోదు చేసుచేసేందుకు డేటా ఎంట్రా ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఈ శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. విద్యాజ్యోతి ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో రెండు షిఫ్ట్‌లుగా సిబ్బంది పని. వీలుగా 84 కంప్యూటర్లు, 168 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఉంటారన్నారు. వారి సరైన పద్దతిలో ఆన్‌లైన్ చేస్తారన్నారు. అందుకు గాను శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పి.రాజేందర్‌రెడ్డి, టివోటిలు పాల్గొన్నారు.





# లింగయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినసిపిఎం నాయకులు

చిట్యాల క్రైమ్ మిర్రర్: సిపిఎం నాయకులు, చిట్యాల రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటీయు) మాజీ అధ్యక్షులు కా,మద్ది లింగయ్య జీవితాంతం కార్మిక వర్గ పక్షపాతిగా ఉన్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల లో శుక్రవారం నాడు కా,మద్ది లింగయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి,స్థూపం వద్ద పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిట్యాల లో సిపియం ఆధ్వర్యంలో జరిపే పేదల ఇండ్ల స్థలాల పోరాటంతో పాటు, రైస్ మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం లింగయ్య చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.లింగయ్య ఆశయ సాధన కోసం ప్రతి పార్టీ కార్యకర్త కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు బొబ్బలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మినారాయణ, అక్కెనపల్లి నాగయ్య,జిట్ట స్వామి, రైస్ మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి లు ఏళ్ల మారయ్య,కడగంచి నర్సింహా, సిఐటీయు నాయకులు బాతుక మల్లారెడ్డి,బద్దుల రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## మల్లం మహేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల లో జరిగే డివైఎఫ్ఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి మల్లం మహేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శుక్రవారం నాడు స్థానిక దొడ్డి కొమరయ్య భవన్లో చిట్యాల లో నవంబర్ 24 25 తేదీలలో జరిగే డివైఎఫ్ఐ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ స్వాతంత్రతోద్యమ స్ఫూర్తి నాటి పోరాట వారసత్వాన్ని డివైఎఫ్ఐ కొనసాగిస్తు నిరుద్యోగ సమస్యలపై పోరాటం నిర్వహిస్తుంది అందరికీ విద్య ఉపాధి కల్పనతోనే దేశాభివృద్ధి సాధ్యమని డివైఎఫ్ఐ కోరుతుంది నేడు యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ గంజాయి మాఫియాని అరికట్టాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది ఇప్పటికే యువతను చైతన్యం చేయడానికి అనేక అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది కేంద్ర ప్రభుత్వం దేశంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా కులం మతం జాతి పేరా యువతను రెచ్చగొడుతూ విద్వేషాలు సృష్టిస్తుంది వెంటనే ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నిటిని భర్తీ చేయాలని డిమాండ్ చేయడం జరుగుతుంది ఈ రాజకీయ శిక్షణ తరగతులకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి కోట్ల అశోక్ రెడ్డి డివైఎఫ్ఐ నల్గొండ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలాది కార్తీక్, గుండాల నరేష్ నాయకులు నాగయ్య, శివ, సాయి ,పవన్, రాజు, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా నిలుస్తుంది

## జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్

### పోలీస్ కుటుంబాలకు ఆర్థిక భరోసా


### అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలకు చేయూత చెక్కు అందజేత



నల్గొండ, క్రైమ్ మిర్రర్: నల్లగొండ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తూ అనారోగ్య కారణంగా మృతి చెందిన ఏఎస్ఐ రమణా రెడ్డి, ఏ.ఆర్.యస్.ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ సుందర్ రావు కుటుంబ సభ్యులకు చేయూత ద్వారా రెండు లక్షల రూపాయలు అందజేసి జిల్లా యస్.పి శరత్ చంద్ర పవర్ శనివారం అందజేసి పరామర్శించి, మాట్లాడారు. చనిపోయిన పోలీసు కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని చెప్పారు. పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో చనిపోయిన పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజ్, సోమయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

## బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర




గండిపేట్(క్రైం మిర్రర్): పరిసరాలను శుభ్రంగా ఉంచాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10వ డివిజన్, 11వ డివిజన్‌లోని దర్గాఖలీజ్‌ఖాన్, 12వ డివిజన్‌లోని హిమాయత్‌సాగర్‌లో తడి, పొడి చెత్త సేకరణ పనులను ఆయన పరిశీలించారు. వంద శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ఆటోలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు యాదగిరి, జగన్, టౌఫిక్ తదితరులున్నారు.

# అయ్యప్ప స్వామి మహాపడి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్





**గండిపేట్(క్రైం మిర్రర్):** అయ్యప్ప భక్తిగీతాలు, భజనలతో మణికొండ మున్సిపాలిటీ ఎల్ఐసీ కాలనీ శుక్రవారం మారుమోగింది. మణికొండ మున్సిపాలిటీ ఎల్ఐసీ కాలనీలో ప్రేమ్‌దాస్‌గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప 18వ మహాపడి పూజ ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ పూజల్లో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, అధ్యక్షులు మెరుగు జితేందర్, కిరణ్ కుమార్, శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటీ మెంబర్ ఏర్పుల కుమార్,మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల మండలం పార్టీ గ్రామానికి చెందిన ఎరుపుల నరసింహ స్వగృహం లో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అనంతరం మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశ్వర్లు, అయ్యప్పలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**గండిపేట్(క్రైం మిర్రర్):** గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 21వ తేదీన కోకాపేట్ గ్రామంలోని లెజెండ్ చైమ్స్ విల్లా నెంబర్ 192 ప్రాంతంలోని డ్రైనేజీ కాలువలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించామన్నారు. సుమారు 50-60 సంవత్సరాల వయస్సు ఉంటుందన్నారు. అతడి వేషాధారణ చూస్తే భిక్షాటన చేస్తూ జీవిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు స్థానికంగా అడిగినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. ప్రమాదవశాత్తు పడి చనిపోయాడా, ఆహారం లేక చనిపోయాడా, మరేదైనా కారణాల వల్ల మరణించాడా అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు. దీంతో పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి సంబంధితులు ఎవరైనా ఉంటే నార్సింగి పోలీస్ స్టేషన్ 9491039034లో సంప్రదించాలని కోరారు.

## అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలో దర్జాగా రోడ్లపై అక్రమంగా నిర్మాణాలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** కొందరు దర్జాగా బస్తీలలోని రోడ్లను ఆక్రమించి తమ నిర్మాణాలు చేసుకుంటూ స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు సష్టిస్తున్నారు. అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలో ఓ వ్యక్తి నూతనంగా ఇంటి నిర్మాణాన్ని చేపడుతున్నాడు. తన స్థలంలో ఇంటిని నిర్మించుకోని పక్కనే ప్రజలు రాకపోకలు సాగించే రోడ్డును ఆక్రమించి మెట్లను నిర్మించాడు. ఇదేమని అడిగిన స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానికులు వెల్లడిస్తున్నారు. ప్రజల అవసరాల నిమిత్తం ఏర్పాటు చేసిన రోడ్లను ఆక్రమించి నిర్మాణాలు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అసలే చిన్న రోడ్లు కావడంతో ఈ దారి గూండా రాకపోకలు సాగించడమే ఇబ్బందికరంగా ఉంటుంది. అలాంటి ఇలా ఎవరికి తోచినట్లు వారు మెట్లు అంటూ రోడ్డుపైకి వచ్చి నిర్మాణాలు చేపడితే తాము ఎలా వెళ్లాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని వీటిని కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎంజీఐటీలో జాతీయ స్థాయి సెంపొసియం







గండిపేట్(క్రైం మిర్రర్): మహాత్మగాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంజీఐటీ)లో శుక్రవారం ప్రతిష్ఠాత్మక జాతీయస్థాయి టెక్నికల్ సెంపొసియమ్ ఘనంగా జరిగింది. ఈ టెక్నికల్ సెంపొసియమ్ సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలకు గొప్ప వేధికగా నిలిచింది. వివిధ విభాగాలు వారి ప్రత్యేక టెక్నికల్ ఫెస్టు నిర్వహించారు. ఈ సింపోసియంను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.సుధాకర్‌రెడ్డిలు జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఈసీఈ) మైక్రోకార్మ్ 2.0, ఇన్ఫర్మేషన్ టెక్నిలజీ(ఐటీ) యుక్తి, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) క్యూబిట్, కంప్యూటర్ సైన్స్ అండ్ మినింగ్(సీఎస్ఎం) కాగ్నివర్జ్, కంప్యూటర్ సైన్స్ అండ్ బిజినెస్(సీఎస్బీ) టెకకృతి, కంప్యూటర్ సైన్స్ అండ్ డిజైన్(సీఎస్ఓ) నెక్స్ఫోరా, ఎలక్ట్రాకల్ అండ్ ఎలక్ట్రానిక్స్(ఈఈఈ) పోటెన్జియా, మెకాట్రానిక్స్ టెక్నివేషన్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్ (ఎంఎంఈ) మెటాలాన్, మెకానికల్ ఇంజనీరింగ్ ఇగ్నిటో, సివిల్ ఇంజనీరింగ్ సిన్ఫ్రాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు రూపొందించిన స్టాల్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే రోబోటిక్ వర్క్షాప్, క్విజ్, మెటా క్రాస్ వార్డ్, ఎగ్జిబిషన్, నాన్-టెక్నికల్ ఈవెంట్స్, ట్రెజర్ హంట్, ఐపీఎల్ యాక్షన్, థగ్ ఆఫ్ వార్, ఇమేజ్ ప్రాంప్టింగ్, మీమ్, కన్వీర్స్ పెయింటింగ్‌తో పాటు కళాశాల ప్రాంగణంలో ప్రత్యేకంగా ఫుడ్ స్టాళ్లతో పాటు స్టార్టప్ స్టాళ్లు కూడా ఏర్పాటు చేశారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో వివిధ ఈవెంట్లల్లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదర్‌గూడ శ్మశానవాటికను అభివృద్ధి చేయాలి

### డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు



**గండిపేట్(క్రైం మిర్రర్):** శ్మశానవాటికలో సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హైదర్‌గూడ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు. అత్తాపూర్ డివిజన్‌లోని హైదర్‌గూడ శ్మశానవాటిక దుస్థితి రోజు రోజుకు దయనీయంగా మారిపోతుందన్నారు. ఈ మేరకు సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ప్రజాభవన్‌లోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ హైదర్‌గూడ శ్మశానవాటిలో విద్యుత్ దీపాలు వెలగడం లేదన్నారు. ప్రహారీ గోడ లేక కుక్కలు చోరవడడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. స్నానాల గదులు లేక రోడ్లపైనే స్నానాలు చేసే దుస్థితి ఉందన్నారు. నీటి సౌకర్యాన్ని పెంచేందుకు నీటి బోరును వేయాలన్నారు.



Sri. A. Revanth Reddy Garu,
The Hon'ble Chief Minister State of Telangana,
Hyderabad.

విషయము: స్మశానవాటికలో విద్యుత్ దీపాలు, ప్రహరిగోడ, స్థానాల గదులు, నీటి సౌకర్యం కోసం బోరు సదుపాయం-గురించి విజ్ఞప్తి

అఅఅ

మేము అనగా హైదర్‌గూడ, అత్తపూర్ ప్రాంతానికి చెందిన ప్రజలము మా ప్రాంతములో స్మశానవాటికలో విద్యుత్ దీపాలుకానీ, స్మశానవాటికకు ప్రహరిగోడ లేదు, స్మశానవాటికకు వచ్చినవారికి స్థానాల గదులు పరియు స్త్రీలు దుస్తులు మార్చుకోవడానికి ఎటువంటి గదులు గానీలేవు చాలా కాలం నుండి ఇక్కడి స్థానికులు చాలా ఇబ్బందులకు గురిఅవుతున్నారు. ఎవరి చావు చేయాలన్న కనీస వసతులు లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. మేము చాలా సంవత్సరాలనుండి మాయొక్క ఇబ్బందులను విన్నవించడం జరిగింది కానీ ఏ నాయకుడు కూడ మా యొక్క మొర వినలేక పోయారు. మా యొక్క స్మశాన వాటికకు కనీస వసతులు కల్పిస్తారని మేము మీతో ప్రార్థిస్తున్నాము.

ధన్యవాదములు

ఇట్లు
యు. శ్రీకాంత్, (మొబైల్ నెం. 9966313551)
యం. బాలసుబ్రమణ్యం (మొబైల్ నెం. 9849366734)

C.M. PRAJAVANI
NOV 202
MAHATMA JYOTHIBA PHULE PRAJA BHAVAN

సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన ఏ ఒక్కరు స్పందించడం లేదని సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. వెంటనే చోరవ తీసుకోని సమస్యలు లేకుండా శ్మశానవాటికను అభివృద్ధి చేయాలన్నారు.

**కమ్యూనిటీహాల్ పై అంతస్తుకు నిధులు మంజూరు చేయాలి...**


అత్తాపూర్ డివిజన్‌లోని హైదర్‌గూడ డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ కమ్యూనిటీహాల్‌కు మరో అంతస్తు ఏర్పాటు చేయాలని కమిటి సభ్యులు కోరారు. నిధులు మంజూరు చేసి వెంటనే పనులను ప్రారంభించాలన్నారు. ప్రస్తుతం ఉన్న కమ్యూనిటీహాల్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఇందులో చిన్న చిన్న ఫంక్షన్స్‌తో పాటు సమావేశాలు జరుగుతున్నాయన్నారు. మరో అంతస్తుకు అనుమతి ఇస్తే ఎంతో బాగుంటుందన్నారు. నిధులు మంజూరు చేసి ప్రజల సౌకర్యార్థం మరో అంతస్తును నిర్మించాలని కోరడం జరిగిందన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వనం నర్సింహ్మా, సోమారం రవీందర్, సోమారం రాజ్‌కుమార్, మద్దూరి బాలసుబ్రహ్మణ్యం, ఉస్కెల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు

### ఎలక్ట్రిషియన్ దుర్గం లింగేశ్వర్

**మంచిర్యాల ప్రతినిధి, క్రైమ్ మిర్రర్:** ఎలక్ట్రిషియన్ 15 నెలలుగా విధులు నిర్వహిస్తున్న వేతనాలు రావడం లేదని మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లోని ధర్మారం గ్రామానికి చెందిన దుర్గం, లింగేశ్వర్ శుక్రవారం మంచిర్యాల జిల్లా ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తన ఆవేదన వ్యక్తంచేశారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి ఐటీడీఏ పరిధిలోని డివిజన్ ఇంజనీరింగ్ కార్యాలయం పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో విద్యుత్ సేవలు మరియు నాకు నిర్దేశించిన విధులను సక్రమంగా నిర్వహించినప్పటికి వేతనాల కోసం అధికారుల చుట్టూ మరియు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయవల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. దీంతో రోజు రోజు కుటుంబ పోషణ భారం పెరుగుతున్నదని ,ఈ విషయం పై మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పిర్యాదుల విభాగంలో పిర్యాదు చేయడం కూడా జరిగినదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు చొరవ తీసుకుని సంబంధిత అధికారులపై చర్య తీసుకొని నాకు న్యాయం చేయాలని కోరారు.





## అసైన్డ్ భూమిపై అధికార పార్టీ

# నేతల కన్ను

**రైతులతో కొనసాగుతోన్న భేరసారాలు...**

**తక్కువ ధరకే రైతుల వద్ద భూముల కొనుగోలుకు ప్రణాళిక**

**తమ అధికార బలంతో అసైన్డ్ భూమికి పట్టాలు సృష్టించేలా ప్లాన్**

**అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 100 ఎకరాల అధికార పార్టీ నేతల కన్ను**

**వందల కోట్ల రూపాయల విలువ చేసే భూములను కారు చౌకగా కొట్టేసేలా ఓ స్థానిక మాజీ ప్రజా ప్రతినిధి స్కెచ్... దానికి అధికార పార్టీ నేతల అండదండలు**

**తుర్కయంజాల్ లోని అసైన్డ్ భూములను అధికార పార్టీ నేతల అండదండలతో చెరబట్టాలని చూస్తున్న ఓ స్థానిక మాజీ ప్రజా ప్రతినిధి కథాకమీషు రేపటి క్రైమ్ మిర్రర్ దినపత్రికలో...**

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది...**

# ప్రభుత్వ భూములపై కన్నేసిన మట్టి మాఫియా

**సోద్యం చూస్తున్న రెవిన్యూ అధికారులు,పోలీసులు**

**రెవిన్యూ,పోలీసుల దృష్టికి వెళ్లిన పట్టించుకోని యంత్రాంగం**


**ఏదేచ్ఛగా అక్రమంగా పట్టిని తరలిస్తున్న పట్టించుకోవడంలో అధికారులు విఫలం**





**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** తుక్కుగూడ మున్సిపాలిటీలో రోజు రోజుకు రెచ్చిపోతున్న మట్టి మాఫియా రావిర్యాల హౌజింగ్ బోర్డు కాలాని సమీపంలో రాత్రి వేలలల్లో టిప్పట్లతో అక్రమంగా మట్టిని గత మూడు, నాలుగు నెలలనుండి అజరమంగా తరలిస్తున్నారు పోలీసులు,రెవెన్యూ అధికారుల దృష్టికి వెళ్లిన ఫలితం మాత్రం శూన్యం ప్రభుత్వ భూమిలో రాత్రికి రాత్రి ఎకరాలకొద్ది మట్టిని తవ్వి సొమ్ము చేసుకుంటున్న మట్టి మాఫియా... గ్రూపులుగా ఏర్పడి నువ్వా నేనా అంటూ పోటీపడుతూ దర్జాగా మట్టిని తరలిస్తుంటే పోలీసుల పెట్రోలింగ్ వాహనాలు తిరుగుతున్నా టిప్పర్లతో మట్టిని తరలిస్తున్న చోద్యం చూస్తున్న పోలీసులు రావిర్యాల గేటు సమీపంలో అమర్చిన సిసి కెమెరాలు పనిచేయడం లేదా.... అని ప్రజలు ప్రశ్నింస్తున్న రు ఇప్పటికైనా నెంబర్ల ఆధారంతో వాహనాలను గుర్తించి అక్రమంగా మట్టిని తరలిస్తున్న వాహనాలను అదుపులో తీసుకోని సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు









# కొండంత అండగా సీఎం సహాయనిధి

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి చేసిన భీమ్ భరత్**

**చేవెళ్ల (క్రైమ్ మిర్రర్):** ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తున్నదని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ అన్నారు. మొయినాబాద్ మండలంలో శుక్రవారం సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక మండలాధ్యక్షుడు తమ్మలి మాణయ్యతో భీమ్ భరత్ పంపిణి చేశారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఏ ఒక్కరు వైద్యం కోసం ఇబ్బందులు పడకుండా సీఎం సహాయనిధి క్రింద పేదలను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని భీమ్ భరత్,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు వెంకట్ రెడ్డి కొత్త జైపాల్ రెడ్డి,సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి,శ్రీరామ్ రెడ్డి,బాలకృష్ణరెడ్డి,గణేష్ రెడ్డి,రాఘవేందర్ రెడ్డి,అజయ్,నిరంజన్ రెడ్డి,రాజేందర్ గౌడ్,నరేందర్ గౌడ్,లబ్ధిదారులు తదితరులున్నారు.

# ఇన్ఫార్మర్ నెపంతో అన్నదమ్ముల దారుణ హత్య

**ములుగు జిల్లాలో మావోయిస్టుల ఘాతుకం**

ములుగు జిల్లా మరోసారి ఉలిక్కిపడింది. ఇన్ ఫార్మర్ల నెపంతో మావోయిస్టులు ఇద్దరు అన్నదమ్ములను దారుణ హత్య చేశారు. వాళ్లిద్దరినీ గొడ్డళ్లతో నరికి చంపడంతో పాటు సీపీఐ మావోయిస్టు పార్టీ వెంకటాపురం%-% వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరున లేఖ కూడా రిలీజ్ చేశారు. ములుగు జిల్లాలో మావోయిస్టులు రెచ్చిపోయారు. ఇన్ఫార్మర్ల పేరుతో అన్నదమ్ములను నరికి చంపారు. అన్నదమ్ములు ఇద్దరినీ దారుణంగా హతమార్చడంతో ములుగు జిల్లాలో ఒక్కసారిగా భీకర వాతావరణం నెలకొంది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ములుగు జిల్లా వాజేడు మండలంలోని పెనుగోలు కాలనీలో ఉంటున్న ఉయిక రమేశ్ పేరూరు పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తుండేవాడు. అతని తమ్ముడు ఉయిక అర్జున్ స్థానికంగా పశువులను మేపుకుంటూ ఉండేవాడు. కాగా ఉయిక అర్జున్ కొద్దిరోజులుగా ఇన్ ఫార్మర్ గా మారి పోలీసులకు సమాచారం చేర వేస్తున్నట్లు మావోయిస్టులు అనుమానించారు. ఈ మేరకు గురువారం అర్ధరాత్రి కొంతమంది మావోయిస్టులు గ్రామంలోకి చొరబడి ఉయిక రమేష్ తో పాటు ఉయిక అర్జన్ ను వేట గొడ్డళ్లతో దారుణంగా హత్య చేశారు. దీంతో ములుగు జిల్లాలో కలకలం చెల రేగింది. విషయం తెలుసుకున్న పోలీసు వర్గాల్లో కూడా అలజడి మొదలైంది. అన్నదమ్ములను హత్య చేసిన అనంతరం భారత కమ్యూనిస్ట్ మావోయిస్ట్ పార్టీ వెంకటాపురం వాజేడు ఏరియా కమిటీ కార్యదర్శి శాంత పేరున లేఖ కూడా రిలీజ్ చేశారు. దాని సారాంశం ప్రకారం.. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గ్రామానికి చెందిన ఉయికె అర్జున్ గ్రామంలో ఉంటూ పోలీస్ ఇన్ ఫార్మర్ గా మారాడు. అతను వాజేడు మండలంలో ఉంటున్నాడు. అతను షికారు పేరుతో చేపల వేటతో పాటు పశువులను మేపే పేరుతో అడవికి వెళ్లి అంతా తిరిగేవాడు. అక్కడ మావోయిస్టుల దళం మకాంలు, కదలికలు గమనించి స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తున్నట్టు మావోయిస్టు పార్టీ నేతలకు అనుమానం కలిగింది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9393446188

## ఆఖరి నిమిషంలో వేలంలోకి ఎంట్రీ ఇచ్చిన డేంజరస్ బౌలర్




ఐపీఎల్-2025 మెగా వేలానికి సర్వం సిద్ధమైంది. సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో నవంబర్ 24, 25 తేదీల్లో ఈ క్యాష్ రిచ్ లీగ్ వేలాన్ని నిర్వహించనున్నారు. అయితే ఆఖరి నిమిషంలో ఈ మెగా వేలంలోకి ఇంగ్లండ్ స్టార్ ప్లేయర్ జోఫ్రా ఆర్చర్ ఎంట్రీ ఇచ్చాడు. ఈ ఆక్షన్ కోసం బీసీసీఐ తొలుత షార్ట్ లిస్ట్ చేసిన జాబితాలో ఆర్చర్‌కు చోటు దక్కలేదు. గత కొంత కాలంగా గాయాలతో సతమతవుతున్న ఆర్చర్‌కి ఐపీఎల్‌లో ఆడేందుకు ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు తొలుత అనుమతి ఇవ్వలేదు. దీంతో అతడిని బీసీసీఐ పరిగణలోకి తీసుకోలేదు. కానీ ఇప్పుడు ఆర్చర్ ఈసీబీతో చర్చించినట్లు తెలుస్తుంది. అతడికి ఐపీఎల్‌లో ఆడేందుకు ఈసీబీ ఎన్‌వోసీ మంజూరు చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఐపీఎల్ మెగా వేలంలో 576వ ఆటగాడిగా ఆర్చర్‌ను బీసీసీఐ చేర్చింది.అయితే భారత క్రికెట్ బోర్డు అతడి బేస్ ప్రైస్‌ను మాత్రం వెల్లడించలేదు. అతడు రూ. 2 కోట్ల కనీస ధర ఉన్న సెట్‌లో ఉండే అవకాశముంది. ఈ ఇంగ్లండ్ ప్రీమియర్ బౌలర్ గత సీజన్‌లో ముంబై ఇండియన్స్‌కు ప్రాతినిథ్యం వహించాడు.ఇక ఆర్చర్‌తో పాటు యూఎస్ఏ స్టార్ బౌలర్ సౌరభ్ నేత్రావల్కర్, బరోడా ఆల్‌రౌండర్ హార్దిక్ తమోర్ కూడా వేలం జాబితాలోకి బీసీసీఐ చేర్చింది. మరోవైపు భారత ఆల్‌రౌండర్ దీపక్ హుడాను అనుమానిత బౌలింగ్ జాబితాలో బీసీసీఐ చేర్చింది.

# ఒకే రోజు 17 వికెట్లు..

### భారత్ తొలి ఇన్నింగ్స్ 150 ఆలౌట్
### ఆదుకున్న నితీశ్ రెడ్డి, రిషబ్ పంత్
### బుమ్రా, సిరాజ్ ధాటికి ఆస్ట్రేలియా విలవిల
### తొలి ఇన్నింగ్స్ 67/7.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ




**బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ(బీజీటీ) సిరీస్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య పెర్త్ టెస్టు తొలి రోజు ఆట అదిరిపోయింది. పేస్‌కు స్వర్గధామమైన పిచ్‌పై పేసర్లు వికెట్ల పండుగ చేసుకున్నారు. పచ్చికతో కళకళలాడుతున్న పిచ్‌పై ఇరు జట్ల పేస్ బౌలర్లు 17 వికెట్లు పడగొట్టారు. ఆసీస్ పేస్ త్రయం హేజిల్‌వుడ్, స్టార్క్, కమిన్స్ ధాటికి టీమ్‌ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 150 పరుగులకే ఆలౌటైంది. వీరి విజృంభణతో 73 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన భారత్‌ను తెలుగు క్రికెటర్ నితీశ్‌రెడ్డి, పంత్ ఆదుకున్నారు. అరంగేట్రం టెస్టులోనే నితీశ్ అద్భుత పరిణతి కనబరిచాడు. భారత్‌ను స్వల్ప స్కోరుకే కట్టడి చేశామనుకున్న కంగారూల సంతోషంపై బుమ్రా నిప్పులు చెరిగే బంతులతో నీళ్లు గుమ్మరించాడు. మెక్‌స్వీనితో మొదలుపెట్టి ఖవాజ, స్మిత్, కమిన్స్‌ను ఔట్ చేసి పెర్త్‌పై పట్టు సాధించేలా చేశాడు. బుమ్రా, సిరాజ్ ధాటికి ఆసీస్ 67 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది.**

**పెర్త్:** క్రికెట్ ప్రపంచంలో అగ్రశ్రేణి జట్లు అయిన భారత్, ఆస్ట్రేలియా మధ్య శుక్రవారం మొదలైన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ) ఆరంభం అదిరిపోయింది. పెర్త్ ఆతిథ్యమిస్తున్న తొలి టెస్టు పేస్ బౌలర్లు వికెట్ల పండుగ చేసుకోవడంతో తొలి రోజే ఏకంగా 17 వికెట్లు నేలకూలాయి. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న టీమ్‌ఇండియా.. ఆస్ట్రేలియా పేసర్ల ధాటికి 49.4 ఓవర్లలో 150 పరుగులకే చేతులెత్తేసింది. తెలుగు కుర్రాడు, తన కెరీర్‌లో మొదటి టెస్టు ఆడుతున్న నితీశ్ రెడ్డి (59 బంతుల్లో 41, 6 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్ కాగా రిషభ్ పంత్ (78 బంతుల్లో 37, 3 ఫోర్లు, 1 సిక్స్) భారత్‌ను ఆదుకున్నారు.



ఆసీస్ పేసర్లు హాజిల్‌వుడ్ (4/29), మిచెల్ స్టార్క్ (2/14), మిచెల్ మార్ష్ (2/12) సత్తా చాటారు. బ్యాటింగ్‌లో విఫలమైనా సారథి బుమ్రా (4/17) నేతృత్వంలోని భారత బౌలింగ్ దళం విజృంభించడంతో కంగారూలు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 27 ఓవర్లలోనే ఏడు వికెట్లు కోల్పోయి 67 పరుగులే చేసి పీకల్లోతు కష్టాల్లో పడింది. బుమ్రాకు తోడుగా సిరాజ్ (2/17), కొత్త కుర్రాడు హర్షిత్ రాణా (1/33) నిప్పులు చెరగడంతో కంగారూల టాపార్డర్ పెవిలియన్‌కు చేరింది. అలెక్స్ కేరీ (19 నాటౌట్), స్టార్క్ (6 నాటౌట్) క్రీజులో ఉన్నారు. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆ జట్టు ఇంకా 83 పరుగులు వెనుకబడి ఉంది.

**బ్యాటింగ్‌లో మారని తీరు**

స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో అవమానకర ఓటమి కంటే భారత బ్యాటర్ల టెక్నిక్, ఆటతీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చినా ఆసీస్ పర్యటనలోనూ మన బ్యాటర్లు అదే వైఫల్యాన్ని కొనసాగించారు. యశస్వి జైస్వాల్, దేవ్‌దత్ పడిక్కల్ డకౌట్ అవగా అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్న 'రన్ మిషీన్' విరాట్ కోహ్లీ (5)దీ అదే పేలవ ఆటతీరు! స్టార్క్ తన రెండో ఓవర్లోనే జైస్వాల్‌ను ఔట్ చేసి తొలి దెబ్బ తీయగా పడిక్కల్‌ను హాజిల్‌వుడ్ వెనక్కి పంపాడు. తనకెంతో ఇష్టమైన కంగారూల గడ్డపై విజృంభిస్తాడనుకున్న కోహ్లీని సైతం అతడే ఔట్ చేశాడు. గత కొంతకాలంగా ఫామ్‌లేమితో సతమతమవుతున్నప్పటికీ ఆసీస్ పేస్ త్రయాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని వికెట్లకు అడ్డుగోడగా నిలిచిన రాహుల్.. థర్డ్ అంపైర్ వివాదాస్పద నిర్ణయానికి బలయ్యాడు. లంచ్ విరామానికి భారత్.. 25 ఓవర్లలో 4 కీలక వికెట్లు కోల్పోయి 51 పరుగులు మాత్రమే చేసింది. లంచ్ తర్వాత లోకల్ బాయ్ మార్ష్.. ధ్రువ్ జురెల్ (11), వాషింగ్టన్ సుందర్ (4)ను ఔట్ చేసి పర్యాటక జట్టును కోలుకోనీయకుండా చేశాడు.

**ఆదుకున్న పంత్, నితీశ్**

73 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన భారత్‌ను వికెట్ కీపర్ పంత్, అరంగేట్ర హీరో నితీశ్ రెడ్డి ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఏడో వికెట్‌కు 48 పరుగులు జోడించి పరువు నిలిపారు. పంత్ తన సహజశైలికి భిన్నంగా ఆడినప్పటికీ తనదైన శైలిలో కొన్ని చూడచక్కని షాట్లు ఆడాడు. మరో ఎండ్‌లో నితీశ్.. అగ్రశ్రేణి స్పిన్నర్ నాథన్ లియాన్‌తో పాటు ఆసీస్ పేసర్ల బౌలింగ్‌లోనూ ఆత్మవిశ్వాసంతో బ్యాటింగ్ చేశాడు. ముఖ్యంగా లియాన్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ షాట్లతో రెండు బౌండరీలు సాధించిన నితీశ్.. కమిన్స్ బౌలింగ్‌లో కొట్టిన అప్పర్ కట్ సిక్సర్‌ను చూసి తీరాల్సిందే. ఈ ఇద్దరూ క్రీజులో కుదురుకుంటున్న తరుణంలో ఆసీస్ సారథి.. పంత్‌ను ఔట్ చేయడంతో భారత్ మళ్లీ కష్టాల్లో పడింది. లోయరార్డర్ బ్యాటర్ల వైఫల్యంతో రెండో సెషన్‌లోనే భారత్ ఆలౌట్ అయింది.

**వణికించిన బుమ్రా, సిరాజ్**

బ్యాటింగ్‌లో విఫలమైనా పేస్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై భారత పేసర్లు నిప్పులు చెరిగారు. ముఖ్యంగా సారథి బుమ్రా తొలి స్పెల్ నభూతో నభవిష్యత్ అన్న రేంజ్‌లో సాగింది. తను వేసిన రెండో ఓవర్ మూడో బంతికి అతడు ఓపెనర్ మెక్‌స్వీనె (10)ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఆ మరుసటి బంతికే లబూషేన్ (2) ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్స్‌లో కోహ్లీ జారవిడిచాడు. కానీ బుమ్రా ఏడో ఓవర్లో.. ఆతిథ్య జట్టుకు డబుల్ స్ట్రోక్ ఇచ్చాడు. నాలుగో బంతికి ఖవాజా (8)ను ఔట్ చేసిన అతడు.. మరుసటి బంతికే ప్రమాదకర స్మిత్‌ను వికెట్ల ముంగిట బలిగొన్నాడు. రెండు ఫోర్లు కొట్టిన ట్రావిస్ హెడ్ (11)ను తొలి టెస్టు ఆడుతున్న హర్షిత్ రాణా క్లీన్ బౌల్డ్ చేయడంతో ఆసీస్ కష్టాలు రెట్టింపయ్యాయి. ఈ క్రమంలో లబూషేన్.. భారత బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. కానీ సిరాజ్.. 3 ఓవర్ల వ్యవధిలో మార్ష్ (6), లబూషేన్‌ను పెవిలియన్ చేర్చి ఆసీస్‌ను కుదురుకోనీయకుండా చేశాడు. 52 బంతులాడి 2 పరుగులే చేసిన లబూషేన్.. సిరాజ్ 17వ ఓవర్లో లెగ్ బిఫోర్‌గా ఔట్ అయ్యాడు. కమిన్స్ (3)ను బుమ్రా ఔట్ చేశాడు.

**సంక్షిప్త స్కోర్లు**

**భారత్ తొలి ఇన్నింగ్స్:** 49.4 ఓవర్లలో 150 ఆలౌట్ (నితీశ్ 41, పంత్ 37, హాజిల్‌వుడ్ 4/29, మార్ష్ 2/12)

**ఆసీస్ తొలి ఇన్నింగ్స్:** 27 ఓవర్లలో 67/7 (కేరీ 19 నాటౌట్, హెడ్ 11, బుమ్రా 4/17, సిరాజ్ 2/17)




## సెమీస్‌కు సాత్విక్ జోడీ

### చైనా మాస్టర్స్ టోర్నీ

**షెన్‌జెన్ (చైనా):** భారత బ్యాడ్మింటన్ ద్వయం సాత్విక్-చిరాగ్ చైనా మాస్టర్స్‌లో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. పారిస్ ఒలింపిక్స్ తర్వాత తొలి టోర్నీ ఆడుతున్న ఈ మాజీ ప్రపంచ నంబర్‌వన్ జోడీ.. శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్స్‌లో 21-16, 21-19తో కిమ్ అస్ట్రుప్-ఆండర్స్ స్కరుప్ (డెన్మార్క్)ను చిత్తుచేసింది. 47 నిమిషాల్లోనే ముగిసిన ఈ పోరులో సాత్విక్-చిరాగ్ ఆది నుంచీ ఆధిపత్యం చెలాయించి మ్యాచ్‌ను సొంతం చేసుకున్నారు. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్ 18-21, 15-21తో అండర్స్ అంటోన్సెన్(డెన్మార్క్) చేతిలో ఓటమిపాలయ్యాడు. లక్ష్యసేన్ నిష్క్రమణతో సింగిల్స్‌లో భారత్ పోరాటం ముగిసింది.

## రాహుల్ ఔట్‌పై వివాదం

టీమ్‌ఇండియా ఓపెనర్ కేఎల్ రాహుల్ ఔట్‌పై వివాదం రాజుకుంది. పెర్త్ టెస్టు తొలి రోజు ఆటలో సహచరులు నిష్క్రమిస్తున్న వేళ ఆసీస్ బౌలర్లకు ఎదురొడ్డి నిలిచిన రాహుల్..థర్డ్ అంపైర్ నిర్ణయంతో ఔట్‌గా వెనుదిరిగాల్సి వచ్చింది. అప్పటి వరకు క్రీజులో కుదురుకున్న రాహుల్..స్టార్క్ బౌలింగ్‌లో బంతిని ఆడబోయాడు. అది కాస్తా నేరుగా కీపర్ చేతుల్లోకి వెళ్లింది. ఫీల్డ్ అంపైర్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆసీస్ డీఆర్ఎస్‌కు వెళ్లింది. పలుమార్లు రిప్లేలో పరిశీలించిన థర్డ్ అంపైర్ రాహుల్ ఔట్ అంటూ ప్రకటించాడు. అయితే స్నికోమీటర్‌లో ఎడ్జ్ కనిపిస్తున్నా..బంతి..బ్యాట్‌ను తాకకపోవడం స్పష్టంగా కనిపిస్తున్నది. మ్యాచ్ మలుపుతిప్పిన థర్డ్ అంపైర్ నిర్ణయాన్ని అందరూ తప్పుబడుతున్నారు.

## దేశవాళీ ధనాధన్‌కు అంతా సిద్ధం

### నేటి నుంచి ముస్తాక్ అలీ టి20 టోర్నీ




న్యూఢిల్లీ: దేశవాళీ ధనాధన్ మెరుపుల 'షో'కు రంగం సిద్ధమైంది. సాధారణంగా ఐపీఎల్ మెగా వేలానికి ముందే ఈ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టి20 టోర్నీని నిర్వహిస్తారు. దీంతో ప్లేయర్లకు ఫ్రాంచైజీలను ఆకర్షించే అవకాశం లభించేది. కానీ ఈసారి వేలానికి ఏమాత్రం సంబంధం లేకుండా ఈ టి20 టోర్నీ శనివారం నుంచి దేశంలోని వివిధ నగరాల్లో (హైదరాబాద్, విశాఖపట్నం, విజయనగరం, రాజ్‌కోట్, ఇండోర్, ముంబై) జరగనుంది. ఠాకూర్ తిలక్ వర్మ సారథ్యంలో హైదరాబాద్ జట్టు ఈ టోర్నీలో పోటీపడనుంది. రాజ్‌కోట్‌లో నేడు జరిగే గ్రూప్ 'ఎ' తొలి లీగ్ మ్యాచ్‌లో మేఘాలయ జట్టుతో హైదరాబాద్ తలపడుతుంది. ఉప్పల్ స్టేడియంలో ఈనెల 25న జరిగే గ్రూప్ 'ఇ' తొలి లీగ్ మ్యాచ్‌లో నాగాలాండ్ జట్టుతో ఆంధ్ర పోటీపడుతుంది. డిసెంబర్ 15వ తేదీన జరిగే ఫైనల్‌తో ఈ టోర్నీ ముగుస్తుంది.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

# పాక్‌లో ఉగ్రవాదుల బీభత్సం..

## 40 మంది మృతి, 25 మందికి గాయాలు

**లోయర్ కుర్రం,(క్రైమ్ మిర్రర్):** పాకిస్తాన్‌లోని లోయర్ కుర్రంలో ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. ప్రయాణికులతో ఉన్న వాహనంపై ఉగ్రవాదుల విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 40 మంది చనిపోయారు. 25 మంది గాయపడ్డారు. ఇందులో పలువురు మహిళలతో పాటు ఓ పోలీసు అధికారి కూడా ఉన్నారు.పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు బీభత్సం సృష్టించారు. లోయర్ కుర్రంలో ప్రయాణికుల వెళ్తున్న వాహనంపై ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 40 మంది చనిపోయారు. 25 మందికి పైగా గాయపడ్డారు. ఇందులో పలువురు మహిళలతో పాటు ఓ పోలీసు అధికారి కూడా ఉన్నారు. వాహనం పరాచినార్ నుంచి పెషావర్‌కు వెళ్తున్నట్లు సమాచారం. ఉచాట్ ప్రాంతంలో ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. క్షతగాత్రుల్లో 8 మంది మండోరి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ దాడికి సంబంధించి పాక్ మంత్రి మొహ్సిన్ నక్వీ ఓ ప్రకటన చేశారు. ఈ దాడి చాలా బాధాకరమని అన్నారు. ఉగ్రదాడిలో ప్రాణ, ఆస్తి నష్టం జరగడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు పిరికిపంద చర్యకు పాల్పడ్డారు. ఈ దాడికి పాల్పడిన వారిని ప్రభుత్వం విడిచిపెట్టదని అన్నారు.దిగువ కుర్రం ఉగ్రదాడిపై ప్రత్యక్ష సాక్షులు కొందరు మాట్లాడుతూ ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారని.. విచక్షణారహితంగా కాల్పులు జరిపారని.. హృదయ విదారక సంఘటన గురించి చెప్పారు. హత్తుగా దాడి చేయడంతో వాహనంలోని వ్యక్తులకు అసలు ఏమి జరుగుతుందో తెలుసుకునే అవకాశం కూడా లేకపోయింది.. ఏమీ అర్థం చేసుకోకముందే.. మృత్యు ఘోష అప్పటికే మొదలైంది.. మృతదేహాల కుప్పలుగా పడడం మొదలైందని చెప్పారు.వాహనంలో ఎక్కువ మంది షియా ముస్లింలు ఉన్నట్లు సమాచారం.

# ప్రభాస్ ఎవరో తనకు తెలియదు



**అమరావతి,,(క్రైమ్ మిర్రర్):** ప్రభాస్ ఎవరో తనకు ఇప్పటికీ తెలియదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తన సైతాన్ సైన్యంతో ప్రభాస్‌తో తనకు సంబంధం ఉన్నట్లు ప్రచారం చేయించారని ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో జగన్ మోహన్ రెడ్డి , ఆదానీలపై వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను ప్రభాస్ అనే వ్యక్తిని ఇంత వరకూ చూడలేదు. నా బిడ్డలపై ప్రమాణం చేసి చెబుతున్నా, ప్రభాస్ ఎవరో నాకు ఇప్పటికీ తెలియదు. ఆయనతో నాకు ఎలాంటి సంబంధం లేదు. జగన్‌కు ఇవ్వన్నీ తెలిసి కూడా, నాకు వ్యక్తిత్వం లేనట్లు ప్రచారం చేయించారు. ప్రభాస్‌తో సంబంధం ఉన్నట్లు గత ఐదేళ్లుగా జగన్ తన సైతాన్ సైన్యంతో సోషల్‌మీడియా వేదికగా విమర్శలు చేయించింది నిజం కాదా? మీకు చెల్లెలిపై ప్రేమ ఉందా? అసలు మీకు సిగ్గు ఉందా?మళ్లీ నా వీడియోనే ప్లే చేసి, మీకు మైలేజీ వచ్చేటట్లు వాడుకుంటున్నారు. మీకు పేరు వస్తుందంటే తల్లి, చెల్లి ఎవరి పేరైనా వాడేస్తారు. నాన్న పేరు సీబీఐ ఛార్జ్ షీట్‌లో పెట్టిస్తారు. మీకు మీరే సాటి‘ అంటూ తీవ్ర స్థాయిలో అన్న జగన్ మోహన్‌రెడ్డిపై మండిపడ్డారు.

ఏపీ మాజీ సీఎం జగన్‌కు పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ రూ.1,750 కోట్ల లంచం ఇచ్చినట్లు అమెరికా ఏజెన్సీల దర్యాప్తులో వెల్లడైన నేపథ్యంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ తన స్వప్రయోజనాల కోసం చెల్లి, తల్లి పేర్లను వాడుకుంటున్నారని మండిపడ్డారు. బాలకృష్ణగారి నివాసంలో ఉన్న ఐపీ అడ్రస్ నుంచి నాపై తప్పుడు ప్రచారం జరిగిందని జగన్‌మోహన్‌రెడ్డి కేసు పెట్టినట్లు ఇటీవల ఎంటర్‌టైనింగ్‌గా చెప్పారు. మీకు నిజంగానే చెల్లెలిపై ప్రేమ ఉంటే, బాలకృష్ణగారి నివాసంలోని సిస్టమ్ ఐపీ అడ్రస్ నుంచి తప్పుడు ప్రచారం జరిగిందని నమ్మితే, ఐదేళ్లు సీఎంగా ఉండి మీరేం గాడిదలు కాశారు? బాలకృష్ణ మీద ఎందుకు విచారణ చేపట్టలేదు? మీరిప్పుడు చెల్లెలిపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్నారు. ప్రభాస్‌కూ నాకూ సంబంధం ఉందని నాపై జరిగిన అసత్య ప్రచారంపై నేను కేసు పెట్టిన వెంటనే ఎందుకు స్పందించలేదని అన్నారు. నా మీద బాలకృష్ణ ఇంటి నుంచి తప్పుడు ప్రచారం జరిగిందని జగన్ ఒక్క ఎంటర్‌టైన్‌మెంట్ వీడియో చూయించారు. మీకు ఇలా జరిగిందని తెలిసి ఉంటే మీరు ఐదేళ్లు సీఎంగా ఉన్నారు. అప్పుడు గాడిదలు కాశారా. విచారణ ఎందుకు చేయలేదు. ప్రభాస్‌కు నాకు సంబంధం ఉందని వైసీపీ సోషల్ మీడియా ప్రచారం చేయలేదా. మా పిల్లల మీద ఒట్టేసి చెబుతున్న ప్రభాస్ ఎవరో నాకు తెలియదు. ఆయన్ని నేను ఎప్పుడూ చూడలేదు. జగన్ ఈ ప్రచారం చేయించారు. నా వీడియో చూయించి జగన్ సానుభూతి పొందాలని చూశారు. జగన్ ఆయన స్వార్థం కోసం అమ్మపై కేసు పెడతారు ...నాన్న

పేరు సీబీఐ చార్జి షీట్‌లో పెడతారు.. తనపై దుష్ప్రచారం చేయిస్తారు‘ అని వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ బాటలో ఏపీ సీఎం చంద్రబాబు నడవొద్దు. ఇక మీదట ఏపీ నుంచి అదానీకి ప్రాజెక్ట్స్ ఇవ్వొద్దు. మోదీ అదానీ వేర్వేరు కాదు. మోదీ అదానికి రక్షణ కల్పిస్తున్నారు.అదానీ మోదీకి డబ్బులు ఇస్తున్నారు. సెబీ చీఫ్ కూడా అదానీ చేతిలో ఉంది. అదానీపై అమెరికాలో కేసు నమోదు చేసిన భారతదేశంలో ఆయనపై ఎటువంటి చర్యలు లేవు. దీన్ని చూస్తేనే అర్థం అవుతుంది మోదీ అదానీల బంధం అని విమర్శలు గుప్పించారు. పదేళ్లలో అదానీ అందనంత ఎత్తుకు ఎదిగాడు. ఇంత డబ్బులు సంపాదించడం ఎలా సాధ్యం. అదానీ వ్యవహారం మోదీకి , దేశానికి అవమానం. కాంగ్రెస్ అడిగే ఒక్క ప్రశ్నకు అయిన మోదీ సమాధానం చెప్పాలి. మోదీ అదానీని అమెరికాకు అప్పగిస్తారా. మోదీ అండతోనే దేశంలో ఇంత అవినీతి జరుగుతుంది. జస్టిస్ డిపా÷-టం÷-మెంట్ ఆఫ్ యూఎస్ఏ గౌతమ్ అదానీపై అభియోగాలు చేసింది. అదానీ టీం దేశంలో కొంతమంది సీఎంలకు లంచాలు ఇచ్చింది. ఇందులో ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఇచ్చింది. ఆగస్టు 2021లో జగన్‌కు ముడుపులు ముట్టాయి. పవర్ సప్లైలో అదానీ జగన్‌ను కలిసి మీకు ఏమి కావాలో ఇస్తామని ప్రామిస్ చేశారు‘ అని వైఎస్ షర్మిల గుర్తుచేశారు.

‘అదానీతో జగన్‌కు కొన్ని కీలక విషయాల్లో డిస్కస్ జరిగింది. జగన్ మోదీకి దత్త పుత్రుడు. ఆయన మీద విచారణ చేయిస్తారా. అదానీపై జేపీసీ వేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అదానీనీ బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి. ఒక సహచరిగా రేవంత్‌కు విజ్ఞప్తి చేస్తున్నాను.. అదానీతో బిజినెస్ చేయొద్దు. నేను జగన్మోహన్ రెడ్డినీ ఎత్తి చూపకపోతే నా ఆస్తి నాకు ఇస్తానని అంటున్నారు. కానీ నేను మాట్లాడకుండా ఉండలేను. నేను కాంగ్రెస్ పార్టీ చీఫ్ ... ఇలాంటివి నేను మాట్లాడకుంటే ఎలా‘ అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు.

# ఢిల్లీలో కొనసాగుతున్న వాయు కాలుష్యం

## వర్క్ ఫ్రమ్ హోమ్‌లో ఉద్యోగులు

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయిలో కొనసాగుతోంది. శుక్రవారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 11.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. దీంతో రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 373తో చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. నగరంలోని మొత్తం 38 మానిటరింగ్ స్టేషన్లలో తొమ్మిదింటిలో ఏక్యూఐ లెవల్స్ తీవ్రమైన కేటగిరీలో నమోదయ్యాయి. ఆనంద్ విహార్, బవానా, జహంగీర్‌పురి, ముండ్కా, నెహ్రూ నగర్, షాదీపూర్, సోనియా విహార్, వివేక్ విహార్, వజీర్‌పూర్‌లో గాలి నాణ్యత సూచీ చాలా అధ్వానంగా ఉంది. ఈ స్టేషన్లలో ఏక్యూఐ లెవల్స్ 400 కంటే ఎక్కువే నమోదైంది. తీవ్ర వాయుకాలుష్యంతో ప్రజలు ఆరోగ్య సమస్యలను నివేదిస్తున్నారు. ఉదయం 8:30 గంటలకు నగరంలో తేమ స్థాయిలు 97 శాతంగా ఉన్నాయి. రోజంతా మోస్తరు పొగమంచు కొనసాగుతుందని భారత వాతావరణ శాఖ (ఎఓఆ) అంచనా వేసింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ప్రస్తుతం ఎన్‌సీఆర్ పరిధిలో గాలి విషపూరితంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. 50శాతం మంది ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోం విధానాన్ని అమలు చేస్తున్నది. ఢిల్లీ ప్రభుత్వంలోని 80 విభాగాలు, వివిధ ఏజెన్సీలతో పాటు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో మొత్తం ఉద్యోగుల సంఖ్య దాదాపు 1.40 లక్షలుగా ఉన్నది. అలాగే, గురుగ్రామ్‌లోని ఐటీ కంపెనీలు సైతం ఉద్యోగులకు ఇంటి నుంచే పని చేసే అవకాశం కల్పిస్తున్నది. గురుగ్రామ్, సోనిపట్, ఫరీదాబాద్‌తో పాటు ఎన్‌సీఆర్‌లోని పలు నగరాల్లో కాలుష్యం కారణంగా కళాశాలలు మూతపడ్డాయి. భవన నిర్మాణం, కూల్చివేతలపై కూడా ప్రభుత్వం నిషేధం విధించింది. పలు వాహనాలను రాజధాని ప్రాంతంలోకి అనుమతించడం లేదు.

# చెత్తపన్ను రద్దుకు అసెంబ్లీ ఆమోదం

## సర్వత్రా హర్ష్ వ్యక్తం చేస్తున్న జనం

**అమరావతి(క్రైమ్ మిర్రర్):** పట్టణ ప్రాంతాల్లో చెత్తపన్ను రద్దుకు శాసనసభ ఆమోదం తెలిపింది. మున్సిపల్‌శాఖ మంత్రి పి నారాయణ బిల్లు ప్రవేశపెట్టగా స్వల్ప చర్చతో సభ ఆమోదించింది. దీంతో సర్వత్రా హర్ష్ వ్యక్తం అవుతోంది. గతంలో వైఎస్ జగన్ హయాంలో చెత్తపన్ను వేయగా, రాష్ట్రంలో నిరసనలు పెల్లుబికాయి. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో చెత్తపన్ను వసూలు, కాంట్రాక్టుల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. టిడిపి హయాంలో మున్సిపాలిటీల్లో ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ పెంచలేదని అన్నారు. ఇంటి పన్ను రూ.50 వున్న పేద వారి నుంచి చెత్తపన్ను ఏడాదికి రూ.360 వసూలు చేశారని ఎద్దేవా చేశారు. చెత్త తొలగింపు కాంట్రాక్టర్లకు సొమ్ము చెల్లించేందుకు వీలుగా ఈ పన్ను వసూలు చేశామని గత పాలకులు చెప్పారన్నారు. 2014-19 మధ్య టిడిపి అధికారంలో ఉన్న సమయంలో మున్సిపాలిటీల్లో ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ పెంచలేదని తెలిపారు. కానీ వైసిపి చెత్తపన్నుతోపాటు ఆస్తి పన్ను పెంచిందన్నారు.

# మహారాష్ట్రలో గెలిచేది కాంగ్రెస్ పార్టీనే

## ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తప్పవుతాయి

### కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

**కర్ణాటక,(క్రైమ్ మిర్రర్):** మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భాగస్వామిగా ఉన్న కూటమిలే విజయం సాధిస్తాయని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. రెండు రాష్ట్రాల్లో బీజేపీ కూటమిలే విజయం సాధిస్తాయంటూ ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలు తప్పవుతాయని డీకే చెప్పారు.ఉత్తర కన్నడ జిల్లాలోని మురుడేశ్వర దేవాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడిన శివకుమార్.. ‘తప్పకుండా మేమే గెలుస్తాం. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారవుతాయి’ అని అన్నారు. తాను మహారాష్ట్రలో ప్రచారం నిర్వహించానని, అక్కడి జనాధరణను చూస్తే తప్పకుండా గెలుస్తామనే నమ్మకం కలిగిందని డీకే చెప్పారు.

# ఎపి అసెంబ్లీ వద్ద ఆసక్తికర పరిణామం

## బొత్సను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్న పవన్

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతోన్న వేళ.. అసెంబ్లీ ప్రాంగణంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. మండలి వేదికగా హాట్ కామెంట్లు చేసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. శుక్రవారం ఆప్యాయంగా కౌగిలించుకున్నారు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కారెక్కేందుకు వస్తుండటం చూసిన వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. ఎదురుగా వెళ్లి పవన్‌ను పలకరించారు.. పవన్ కల్యాణ్ తనవైపు వస్తుండటం చూసి ఎదురెళ్లి ఆలింగనం చేసుకున్నారు బొత్స.. మరోవైపు పవన్ వస్తుండడాన్ని చూసి పక్కకు వెళ్లిపోయారు మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి, ఇతర వైసీపీ ఎమ్మెల్సీలు. అయితే, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కారు ఎక్కేందుకు వస్తున్న సమయంలో పవన్ కంటపడి నమస్కారం చేశారు బొత్స సత్యనారాయణ.. ఇక, బొత్స స్పందనను చూసి ఆయనకు ఎదురెళ్లారు పవన్ కల్యాణ్.. అయితే, పవన్ కల్యాణ్ తనవైపు వస్తుండటం చూసి ఎదురెళ్లి ఆలింగనం చేసుకున్నారు బొత్స.. అంతే కాదు.. బొత్స భుజంపై తట్టి మర్యాదపూర్వకంగా కరచాలనం చేసి నమస్కారం పెట్టి అక్కడి నుంచి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కారువైపు వెళ్లిపోయారు.. అయితే, ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిపోయింది..

# 50లక్షలు దాటిని దీపం గ్యాస్ పథకం

## పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

**విజయవాడ,,(క్రైమ్ మిర్రర్):** దీపం పథకంలో మూడు వారాల్లోనే అద్భుతంగా 50 లక్షల మైలురాయిని దాటామని పౌరసరఫరాల శాఖ మంత్రి మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గ్యాస్ బుక్ చేసుకున్న 48 గంటల్లోనే మీ ఖాతాలో డబ్బులు జమ చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకున్నాయి. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచిత గ్యాస్ అందిస్తాం. ఎవరికీ ఎటువంటి అపోహలు అవసరం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మహిళల కళ్లల్లో ఆనందం నింపే విధంగా దీపం2 పథకాన్ని సీఎం నారా చంద్రబాబునాయుడు ఇచ్చాపురంలో ప్రారంభించారని గుర్తుచేశారు. కృష్ణలంకలో దీపం పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్‌లను శుక్రవారం మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కృష్ణలంకలో అందజేశారు. ఉచిత గ్యాస్ సిలిండర్లను కృష్ణలంకలో ఈరోజు మహిళలకు అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... చంద్రబాబు 1999లోనే దేశంలోనే మొదటిసారిగా మహిళల ఆరోగ్య భద్రత గురించి ఆలోచన చేసి దీపం పథకం అమలు చేశారని.. ఉమ్మడి ఏపీలో గ్యాస్ బండలు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కోటి 55 లక్షల 200 గ్యాస్ కనెక్షన్ ఏపీలో ఉన్నాయని వెల్లడించారు. ‘ప్రతి కుటుంబానికి ఉచిత గ్యాస్ బండ అందించే విధంగా నిర్ణయించాం. ఈపథకానికి గ్యాస్ కనెక్షన్, ఆధార్ కార్డు, వైట్ రేషన్ కార్డు ఉండాలి. ఈ మూడు అంశాలు ప్రాతిపదికనే మేము ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తున్నాం. కావాలనే వైసీపీ నేతలు ఈ పథకంపై అసత్యం ప్రచారం చేస్తున్నారు. మొన్న వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి చాలా ఆశ్చర్యంగా కోటి 85 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని ప్రకటించారు. మరి అదనంగా 30 లక్షల గ్యాస్ కనెక్షన్‌లకు ఇంట్లో కూర్చుని బటన్ నొక్కారా. గ్యాస్ కంపెనీల సమాచారం మేరకే కోటి 55 లక్షల 200 కనెక్షన్ మాత్రమే ఉన్నాయి. 894 కోట్ల రూపాయలు అడ్వాన్స్ కింద ఇప్పటికే జమ చేశాం. అద్భుతమైన భవిష్యత్తు ఇవ్వాలని మహిళలకు చంద్రబాబు. పవన్ కల్యాణ్ కోరుకుంటున్నారు.

# డిసెంబర్ నుంచి అమరావతి పనులు వేగవంతం

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి,నవంబర్22(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేశారు. అయితే, బడ్జెట్‌పై చర్చలో భాగంగా.. అసెంబ్లీ సమావేశాల ఆఖరి రోజు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు.. అసెంబ్లీలో సుదీర్ఘ ప్రసంగం చేసిన చంద్రబాబు.. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా స్వర్ణాంధ్ర -2047 డాక్యుమెంట్‌ను వివరించారు. ఇందులో విజన్ 2027 కూడా ప్రకటించారు. అంటే 2027 నాటికి అమరావతి ఎలా ఉండబోతోంది. పోలవరం నిర్మాణం పరిస్థితి ఏంటనే దానిపై క్లియర్ కట్ ప్రజెంటేషన్ ఇచ్చారు సీఎం చంద్రబాబు.. అంతేకాకుండా.. డిసెంబర్ నుంచి అమరావతి పనులు



పరుగులు పెట్టనున్నాయని.. మూడేళ్లలో అమరావతికి కచ్చితమైన రూపురేఖలు ఇస్తామన్నారు. 6, 9, 12, 30నెలల చొప్పున భవనాల నిర్మాణాలకు డెడ్‌లైన్స్ తోపాటు.. మూడేళ్లలో 50వేల కోట్ల ఖర్చుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. పోలవరం కూడా 2027నాటికే పూర్తి, జాతికి అంకితం చేస్తామని.. సభలో విజన్ 2047తోపాటే 2027లక్ష్యాలను సీఎం చంద్రబాబు వివరించారు..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. వచ్చే ఎన్నికల గురించి, సీఎం ఎవరు ఉంటారన్నదానిపై కూడా క్లారిటీ చ్చారు.. ఐదోసారి కూడా ముఖ్యమంత్రిగా వస్తానంటూ చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అంటే.. వచ్చే సారి కూడా తానే ముఖ్యమంత్రి అంటూ చెప్పకనే చెప్పారు.. సీఎం చంద్రబాబు.. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు 4.0 వెర్షన్ ఇప్పుడే మొదలైందన్న చంద్రబాబు.. ఐదోసారి కూడా తానే ముఖ్యమంత్రిగా వస్తానంటూ ధీమా వ్యక్తంచేశారు. మంచి చేసే వారిని ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపిస్తారన్న చంద్రబాబు.. కొన్ని రాష్ట్రాలలో ఒకే పార్టీ 30 ఏళ్లు పాలించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నినాదంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని.. టీమ్ లీడర్‌గా తాను పనిచేస్తానని.. మిగతా సభ్యులు కూడా ఇందుకోసం కృషి చేయాలంటూ సీఎం చంద్రబాబు సూచించారు. ఎమ్మెల్యేలంతా.. తమ తమ నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలని సూచించారు.ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. పదిరోజుల పాటు జరిగిన సమావేశాలు శుక్రవారంతో ముగిసాయి. దాదాపు 60 గంటలపాటు సమావేశాలు జరిగాయని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ సమావేశాల్లో 21 బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.

## కొదమసింహలో లేనిది..మగధీరలో చూపించా :రాజమౌళి



భావోద్వేగ సన్నివేశాలు మలిచి ప్రేక్షకుడి మదిలో చెరగని ముద్ర వేయడంలో దర్శక ధీరుడు ఎస్.ఎస్.రాజమౌళి సిద్ధహస్తుడు. అందుకే ఆయన తీసే సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. ఇక ఎమోషనల్ సన్నివేశాలు, హీరో ఎలివేషన్ సీన్స్ తీయడంలో ఆయనది ప్ఓరత్యేకమైన శైలి. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'మగధీర' రామ్‌చరణ్ కెరీర్‌లో భారీ విజయాన్ని అందుకుంది. అందులోని ఓ సన్నివేశం భావోద్వేగభరితంగా రావడానికి చిరంజీవి నటించిన 'కొదమ సింహం' చిత్రమే కారణమని రాజమౌళి ఓ సందర్భంలో పంచుకున్నారు. చిరంజీవి 'కొదమసింహం' మూవీలో రౌడీలు చిరును పీకల్లోతు ఇసుకలో పాతిపెట్టి వెళ్లిపోగా...అక్కడే ఉన్న ఆయన గుర్రం ఆయన నోటికి తాడు అందించి కాపాడుతుంది. అయితే, ఆ కష్టంలో నుంచి బయటకు వచ్చిన ఆయనకు, గుర్రానికీ అనుబంధం లేదని రాజమౌళి భావించారు. అందుకే 'మగధీర'లో ఇసుక ఊబిలో కూరుపోయిన చరణ్ బయటకు వచ్చిన తర్వాత తన గుర్రాన్ని కౌగలించుకుంటాడు. ఒక స్నేహితుడిలా చూస్తూ దానితో కృతజ్ఞత భావంతో మాట్లాడతాడు. అలా నా సినిమాల్లో బలమైన సన్నివేశాలు ప్రేక్షకుల ఆలోచనల నుంచి స్ఫూర్తి పొంది రాసినవే ఉంటాయి' అని రాజమౌళి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం రాజమౌళి ఎంబి 29 పనుల్లో బిజీగా ఉన్నారు.



## పుష్ప-2 రిలీజ్ వేళ..మళ్లీ తెరపైకి గరికపాటి కామెంట్స్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'పుష్ప 2' సినిమా రిలీజ్ కి దగ్గరపడుతున్న వేళా సోషల్ మీడియాలో కొత్త రచ్చ మొదలైంది. గతంలో ప్రముఖ ప్రవచనకారుడు గరికపాటి నరసింహారావు 'పుష్ప' సినిమాపై చేసిన వ్యాఖ్యలు మళ్ళీ ట్రెండ్ అవుతున్నాయి. 2021లో 'పుష్ప' సినిమా రిలీజ్ అయినా టైమ్‌లో ఇలాంటి సినిమాలు సమాజానికి హానికరం అంటూ గరికపాటి నరసింహారావు వ్యాఖ్యలు చేసిన విషయం తెల్సిందే. ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే వ్యక్తిని హీరోగా చూపించడం ఎంతవరకూ సమంజసం. సినిమా మొత్తం స్మగ్లింగ్ చూపించి. చివరలో మంచిగా చూపిస్తాం తదుపరి భాగం వరకూ వేచి చూడండి అంటారు. ఇది ఎంతవరకూ న్యాయం. ఈలోపు సమాజం చెడిపోవాలా స్మగ్లింగ్ చేసే వ్యక్తి 'తగ్గేదే లే' అంటాడా. ఇప్పుడు అదొక ఉపనిషత్ సూక్తి అయిపోయింది. ఈ చిత్ర హీరో దర్శకుడు తనకు సమాధానం చెప్తే కడిగేస్తా. ఒక కుర్రాడు ఎదుటివ్యక్తిని కొట్టి.. 'తగ్గేదే లే' అంటున్నాడు. ఈ డైలాగ్ వల్ల సమాజంలో నేరాలు పెరిగిపోతున్నాయి. 'తగ్గేదే లే' అనేది హరిశ్చంద్రుడు, శ్రీరాముడు వంటి వారు వాడాలి. అంతేకానీ స్మగ్లర్లు కాదంటూ' ఆయన మండిపడ్డారు. అయితే అప్పుడు ఈ వ్యాఖ్యలు వైరల్ అయ్యి పెద్ద దుమారమే రేపాయి. గరికపాటికి సినిమా ఫ్యాన్స్‌తో సహా పలువురు సెలబ్రిటీలు కౌంటరు ఇచ్చారు.

## దిష్టి తగులుతుందని చెప్పలేదు

గత ఏడాది జూన్‌లో తన ప్రియుడు జహీర్ ఇక్బాల్‌ని పెళ్లాడి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది బాలీవుడ్ అందాలభామ సోనాక్షి సిన్హా. తన తాజా ఇంటర్వ్యూలో తన ప్రేమ, పెళ్లి, వైవాహిక జీవితం గురించి ఆసక్తికరంగా మాట్లాడింది సోనాక్షి. 'పెళ్లికి ముందు ఏడేండ్లు మేం డేటింగ్‌లో ఉన్నాం. కానీ ప్రపంచానికి తెలీదు. మా బంధం మా వ్యక్తిగతం. ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం లేదని భావించాం. చెబితే ఏదిపడితే అది రాసేస్తారు. పైగా దిష్టి తగిలే అవకాశం ఉంది. అందుకే చెప్పలేదు. ఏడేండ్ల తర్వాత ఇద్దరం కలిసి పెళ్లి నిర్ణయం తీసుకున్నాం. పెళ్లి జీవితంలో మరపురాని ఘట్టం. అందుకే గుర్తుండిపోయేలా చేసుకోవాలనుకున్నాం. ముందు పెద్దల అంగీకారం తీసుకున్నాం. ఆత్మీయులు, మమ్మల్ని ప్రేమించేవాళ్ల సమక్షంలో సింపుల్‌గా సెలబ్రేట్ చేశాం. మా పెళ్లిలో హాజరైన అందరూ మమ్మల్ని ప్రేమించేవారే కావడం విశేషం. వారందరి దీవెనల వల్లే ఇప్పుడు భార్యాభర్తలుగా ప్రతి క్షణాన్నీ ఎంజాయ్ చేస్తున్నాం' అంటూ చెప్పుకొచ్చింది సోనాక్షి.

## రామ్ సరసన మిస్టర్ బచ్చన్ హీరోయిన్




**న**టుడు రామ్ పోతినేని హీరోగా కొత్త సినిమా పట్టాలెక్కింది. 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' విజయాన్ని అందుకున్న మహేశ్ ఈ చిత్రానికి దర్శకత్వం చేయనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఇది నిర్మితం కానుంది. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమం హైదరాబాద్‌లో వేడుకగా జరిగింది. ఇందులో చిత్రబృందం పాల్గొన్నారు. దర్శకులు హను రాఘవపూడి, గోపీచంద్ మలినేని, శివ నిర్వాణతోపాటు సినీ ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొని టీమ్‌కు అభినందనలు తెలిపారు. ముహూర్తపు షాట్‌కు హను రాఘవపూడి క్లాప్ కొట్టారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'డబుల్ ఇస్మార్ట్' తర్వాత రామ్ నటిస్తోన్న చిత్రమిదే. రామ్ 22వ సినిమాగా ఇది సిద్ధమవుతోంది. ఖీజూనీ 22గా ప్రచారంలో ఉంది. హై ఎనర్జీతో న్యూ ఏజ్ స్టోరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు సమాచారం. రామ్ విభిన్నమైన లుక్‌లో కనిపిస్తారని వార్తలు వస్తున్నాయి. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా కనిపించనున్నారు. నవీన్ యెర్నేని, రవిశంకర్‌లు దీన్ని నిర్మిస్తున్నారు. 'మిస్టర్ బచ్చన్'తో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే.

## అలా అయితే ఐటమ్‌సాంగ్‌కి రెడీ: అనన్య పాండే

ఒకప్పుడు ఐటెమ్ సాంగ్స్ అంటే.. వాటికోసం ప్రత్యేకంగా నర్తకీమణులుండేవారు. జయమాలిని, సిల్క్‌స్మిత, అనూరాధ.. ఇలా అనమాట. ఇప్పుడు ఆ బాధ్యతను కూడా స్టార్ హీరోయిన్లే మోసేస్తున్నారు. ఒక సినిమాలో హీరోయిన్‌గా చేస్తే ఎంత పారితోషికం ముడుతుందో.. ఒక్క పాటకు అంత పారితోషికం ఇస్తామంటే ఎవరు కాదంటారు చెప్పండి? ఐశ్వర్యరాయ్ దగ్గర్నుంచి శ్రియ, సమంత, కాజల్, తమన్నా రీసెంట్‌గా త్రిష.. ఇలా చాలామంది స్టార్ హీరోయిన్లు ఐటమ్ సాంగ్స్‌లో మెరిసన వారే.

ఇప్పుడు ఈ లిస్ట్‌లో చేరడానికి బాలీవుడ్ భామ అనన్య పాండే కూడా సుముఖత వ్యక్తం చేస్తున్నది. ఇటీవల ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'ఐటమ్ సాంగ్స్‌లో చేయడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు. కాకపోతే కథకు సంబంధం లేకుండా, కథ డిమాండ్ చేయకపోయినా కొందరు అనవసరంగా ఐటమ్ సాంగ్స్ పెడుతుంటారు. అలాంటి పాటల్లో నర్తించను, నటించను. నేను ఐటమ్ సాంగ్ చేస్తే అది కథలో ఉండాలి. కథ ఆ పాటను డిమాండ్ చేయాలి. అలాంటి పాట వస్తే తప్పకుండా ఐటమ్ సాంగ్ చేస్తా.' అని తెలిపింది అనన్య పాండే.




## మేమిద్దరం విడిపోవాలనుకుంటున్నాం

### కోర్టుకు తెలిపిన ఐశ్వర్య...ధనుష్

తమిళ స్టార్ హీరో ధనుష్, సూపర్ స్టార్ రజనీకాంత్ కూతురు ఐశ్వర్య రజనీకాంత్ జంట విడాకుల కోసం ఫ్యామిలీ కోర్టుకు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. వీరి దరఖాస్తుపై చెన్నై ఫ్యామిలీ కోర్టులో విచారణ జరిగింది. విచారణకు వీరిద్దరూ తొలిసారి కోర్టు ఎదుట హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విడిపోవడానికి గల కారణాలను కోర్టుకు తెలియజేశారు. తాము కలిసి ఉండాలనుకోవడం లేదని.. విడిపోవాలనే నిర్ణయించుకున్నట్లు కోర్టుకు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న కోర్టు తుది విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. ఆ రోజున తీర్పు వెలువరించనుంది. కాగా, ధనుష్-ఐశ్వర్య జంట తాము విడిపోతున్నట్లు 2022 జనవరిలో ప్రకటించిన విషయం తెలిసిందే. 18 ఏళ్ల బంధానికి ముగింపు పలుకుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇద్దరూ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. '18 ఏళ్లపాటు స్నేహితులుగా, భార్యాభర్తలుగా, తల్లిదండ్రులుగా, శ్రేయోభిలాషులుగా అర్థం చేసుకొని మా ప్రయాణం కొనసాగించాం. ఇప్పుడు మేము వేరువేరు దారుల్లో ప్రయాణించేందుకు సిద్ధమయ్యాం. మేమిద్దరం విడిపోవాలని నిర్ణయించుకున్నాం' అంటూ సోషల్ మీడియా ద్వారా ప్రకటన చేశారు. సూపర్ స్టార్ రజనీకాంత్ పెద్దకుమార్తె అయిన ఐశ్వర్య.. 2004 నవంబర్ 18న ధనుష్‌ను వివాహం చేసుకుంది.






Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Sreenu and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.